


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక
ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 1 సంచిక : 206 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : ఒంగోలు బుధవారం 1 ఏప్రిల్ 2026 వెల : 1/-రూ ॥
VOLUME :1 ISSUE :206 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : ONGOLE WED 1 APRIL 2026 PRICE : 1/- RS
Simultaneously Published form Ongole,Visakhapatnam,Kakinada,Bapatla,Narasarao Peta, YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur

## ఇది లక్షద్వీప్ కాదు... వైజాగ్!

### ఆసక్తికర వీడియో పంచుకున్న మంత్రి నారా లోకేశ్



- ఏపీ పర్యాటక రంగ ప్రమోషన్‌పై మంత్రి లోకేశ్ దృష్టి
- సోషల్ మీడియా వేదికగా ఆకట్టుకుంటున్న ప్రచార వీడియో
- ఇది లక్షద్వీప్ కాదు వైజాగ్ అంటూ ఆసక్తికర పోలికలు
- ప్రకృతి, ఆధ్యాత్మికత, అవకాశాల సంగమం ఏపీ అని ట్వీట్

పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్ పర్యాటక రంగ అభివృద్ధిపై రాష్ట్ర ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేశ్ ప్రత్యేకంగా దృష్టి సారించారు. రాష్ట్రంలోని పర్యాటక ప్రదేశాల గొప్పతనాన్ని ప్రపంచానికి చాటిచెప్పేలా సోషల్ మీడియా వేదికగా ఒక ఆసక్తికరమైన ప్రచార వీడియోను ఆయన పంచుకున్నారు.

- మిగతా2లో


## క్వాంటం అప్లికేషన్లతో ఆంధ్రప్రదేశ్ కే
# తొలి ప్రయోజనాలు

- 'మేడ్ ఇన్ అమరావతి' బ్రాండ్‌తో క్వాంటం హార్డ్ వేర్ ఉత్పత్తి లక్ష్యం
- ఏప్రిల్ 14న అమరావతిలో దేశంలోనే తొలి ఓపెన్ క్వాంటం కంప్యూటర్ ప్రారంభం
- 2030 నాటికి గ్లోబల్ క్వాంటం హబ్?గా ఏపీని తీర్చిదిద్దేలా ప్రణాళిక
- క్వాంటం హార్డ్ వేర్ తయారీ ఎకోసిస్టంపై సీఎం చంద్రబాబు కీలక రౌండ్ టేబుల్ సమావేశం




పెన్ పవర్ డెస్క్:క్వాంటం కంప్యూటింగ్ అప్లికేషన్ల ద్వారా లభించే ప్రయోజనాలను దేశంలోనే తొలిగా అందుకునేది ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమేనని ముఖ్యమంత్రి చంద్రబాబు సంతోషం వ్యక్తం చేశారు. భవిష్యత్తు సాంకేతికత అయిన క్వాంటం కంప్యూటింగ్‌లో 'ఫస్ట్ మూవర్ అడ్వాంటేజ్'ను అందిపుచ్చుకోవడం ద్వారా రాష్ట్రానికి అపార అవకాశాలు లభిస్తాయని ఆయన స్పష్టం చేశారు. మంగళవారం సచివాలయంలో 'అమరావతి క్వాంటం వ్యాలీ – క్వాంటం హార్డ్ వేర్ మాన్యుఫాక్చరింగ్ ఎకోసిస్టమ్' అనే అంశంపై జరిగిన ఉన్నత స్థాయి రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. జాతీయ క్వాంటం మిషన్ లక్ష్యాలకు అనుగుణంగా ఏర్పాటు చేస్తున్న అమరావతి క్వాంటం వ్యాలీ (ఏక్యూవీ), దేశానికే ప్రగతి ప్రేరకంగా నిలుస్తుందని అన్నారు.
ఈ కీలక సమావేశానికి నేషనల్ క్వాంటం మిషన్ డైరెక్టర్ జేబీవీ రెడ్డి, స్టేట్ క్వాంటం మిషన్ డైరెక్టర్ సీవీ శ్రీధర్, ఐబీఎం డైరెక్టర్ అమిత్ సింఘీతో పాటు సీడాక్, సీడాట్, డీఆర్‌డీవో, బార్క్ వంటి కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల ప్రతినిధులు హాజరయ్యారు. మూడు దశాబ్దాల క్రితం ఐటీని అందిపుచ్చుకుని హైదరాబాద్‌ను నాలెడ్జ్ ఎకానమీగా మార్చిన స్ఫూర్తితో, ఇప్పుడు క్వాంటం టెక్నాలజీని ఏపీ అభివృద్ధికి చోదకశక్తిగా మలుస్తామని చంద్రబాబు వివరించారు. గతంలో ఐటీ నిపుణుల కోసం ఇంజనీరింగ్ కాలేజీలు, ట్రిపుల్ ఐటీలను ఏర్పాటు చేసినట్లే,

- మిగతా2లో



### ఏపీ రాజధానిగా అమరావతికి
## చట్టబద్ధత...
### నేడు లోక్‌సభలో కీలక బిల్లు


- ఏపీ ఏకైక రాజధానిగా అమరావతికి చట్టబద్ధ హోదా
- బుధవారం నాడు లోక్‌సభలో ఏపీ పునర్వ్యవస్థీకరణ సవరణ బిల్లు
- విభజన చట్టంలోని సెక్షన్ 5కు సవరణ చేయనున్న కేంద్రం
- ఇప్పటికే ఏపీ అసెంబ్లీలో ఏకగ్రీవంగా తీర్మానం
- జూన్ 2, 2024 నుంచి సవరణ అమల్లోకి వచ్చేలా నిబంధన

- మిగతా2లో

## ఏపీలో చేనేతలకు 'పవర్' గిఫ్ట్... నేటి నుంచే!

- చేనేత మగ్గాలకు 200, పవర్‌లూమ్‌లకు 500 యూనిట్ల ఉచిత విద్యుత్
- ఏప్రిల్ 1 నుంచి రాష్ట్రవ్యాప్తంగా పథకం అమలు
- లక్షకు పైగా చేనేత కుటుంబాలకు ప్రత్యక్షంగా లబ్ధి
- పథకం కోసం ఏటా రూ.150 కోట్లు వెచ్చించనున్న ప్రభుత్వం
- ఎన్నికల హామీని నెరవేర్చిన ఎన్డీయే ప్రభుత్వం

- మిగతా2లో



## బందరులో ఒక బఫూన్ ఉన్నాడు



- మంగళగిరి టీడీపీ ఆఫీసులో మంత్రి కొల్లు రవీంద్ర మీడియా సమావేశం
- వైసీపీ నేత పేర్ని నానిపై తీవ్ర విమర్శలు
- మడ అడవులు ఆక్రమించి పేర్ని నాని అక్రమంగా చెరువులు తవ్వారన్న ఆరోపణ
- తప్పు చేసిన వారిని ఎవరినీ వదిలిపెట్టబోమని అధికారులకు ఆదేశాలిచ్చినట్లు వెల్లడి

- మిగతా2లో

### పవన్ కల్యాణ్ శాఖకు జాతీయ స్థాయిలో అవార్డుల పంట..
## 24వ స్థానం నుంచి అగ్రస్థానానికి ఏపీ



- డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నేతృత్వంలోని పంచాయతీరాజ్ శాఖకు 5 జాతీయ అవార్డులు
- రెండు విభాగాల్లో దేశంలోనే ప్రథమ స్థానంలో నిలిచిన ఆంధ్రప్రదేశ్
- గత ప్రభుత్వ హయాంలో 24వ స్థానం నుంచి మొదటి స్థానానికి ఎగబాకిన ఏపీ
- పల్లెపండుగ, పల్లె వెలుగు వంటి కార్యక్రమాలతో మెరుగైన పనితీరు
- ఈ పురస్కారాలను ప్రకటించిన కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ

- మిగతా2లో

## కాంగ్రెస్ నేతలు రాజకీయ రాబందుల్లా తయారయ్యారు

- ప్రపంచ సవాళ్ల మధ్య భారత్ నిలకడగా ఉందని వ్యాఖ్య
- కాంగ్రెస్ వదంతులు వ్యాపింపజేస్తోందని తీవ్ర విమర్శలు
- గుజరాత్‌లోని డీసా ఎయిర్‌బేస్‌ను ప్రారంభించిన ప్రధాని
- ఈ ప్రాజెక్టు ఆలస్యానికి కాంగ్రెసే కారణమని ఆరోపణ
- దేశ ఐక్యతకు పాటుపడాలని ప్రజలకు పిలుపు



పెన్ పవర్ డెస్క్:ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కాంగ్రెస్ పార్టీపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ప్రపంచవ్యాప్తంగా ఇంధన, భౌగోళిక రాజకీయ సవాళ్లు నెలకొన్నప్పటికీ, భారతదేశం స్థిరంగా ఉందని స్పష్టం చేశారు. మంగళవారం గుజరాత్‌లోని వావ్–థరాడ్‌లో రూ.19,800 కోట్లకు పైగా విలువైన అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించిన సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. దేశ ఐక్యతను దెబ్బతీస్తూ, కాంగ్రెస్ వదంతులను ప్రచారం చేస్తోందని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ నేతలు రాజకీయ రాబందుల్లా తయారయ్యారని మండిపడ్డారు.పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతలు, యుద్ధ పరిస్థితుల కారణంగా ప్రపంచ ఇంధన సరఫరాపై తీవ్ర ప్రభావం పడుతోందని మోదీ అన్నారు. "ప్రపంచంలోని ఎన్నో దేశాలు

- మిగతా2లో

## అమెరికా సాయం చేయదు.. మీ ఆయిల్ మీరే తెచ్చుకోండి
### మిత్రదేశాలపై ట్రంప్ ఫైర్



- ఇరాన్‌పై దాడులకు సహకరించని మిత్రదేశాలపై ట్రంప్ ఆగ్రహం
- మీ ఆయిల్‌ను మీరే తెచ్చుకోండి అంటూ 'ట్రూత్ సోషల్'లో పోస్ట్
- అమెరికా నుంచి కొనుగోలు చేయండి లేదా బలవంతంగా తెచ్చుకోండి అని సూచన
- హర్మూజ్ జలసంధిని ఇరాన్ దిగ్బంధించడంతో పెరిగిన చమురు ధరలు

- మిగతా2లో

## ఒక్కడు... 27 బైకులు చోరీ చేశాడు!

- ప్రకాశం జిల్లాలో ఘరానా దొంగ అరెస్ట్
- 27 బైకులు చోరీ చేసిన వైనం
- చెడు వ్యసనాల కోసమే దొంగతనాలు చేస్తున్నట్లు వెల్లడి
- నిందితుడి నుంచి రూ.10 లక్షల విలువైన బైకులు స్వాధీనం
- అరెస్ట్ సమయంలో కిలోకు పైగా గంజాయి కూడా పట్టివేత

- మిగతా2లో



పెన్ పవర్ డెస్క్:ఒకటి కాదు రెండు కాదు... ఏకంగా 27 బైకులను ఒక్కడే చోరీ చేశాడు. చెడు వ్యసనాలకు బానిసై, సులభంగా డబ్బు సంపాదించేందుకు దొంగగా మారిన ఓ వ్యక్తిని ప్రకాశం జిల్లా పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుడి నుంచి సుమారు రూ.10 లక్షల విలువైన 27 మోటార్‌సైకిళ్లను, కిలోకు పైగా

## మా పంటలు ఎండిపోతుంటే అక్రమంగా విద్యుత్ ఉత్పత్తి చేస్తారా?

### ఏపీ ప్రభుత్వంపై మంత్రి జూపల్లి ఆగ్రహం

- శ్రీశైలం జలాశయంలో నీటి నిల్వలు తగ్గినా ఏపీ విద్యుత్ ఉత్పత్తి చేస్తోందన్న జూపల్లి
- ఏపీ ప్రభుత్వం కనీసం తాగడానికి నీళ్లు కూడా లేకుండా చేస్తోందని ఆవేదన
- రైతుల హక్కులు కాలరాస్తే ఊరుకోబోమని హెచ్చరిక

- మిగతా2లో



## తెలంగాణలో ఐదు రోజుల పాటు వర్షాలు

- ఉరుములు, మెరుపులతో కూడిన వడగళ్ల వాన కురిసే అవకాశం ఉందని వెల్లడి
- గంటకు 50 నుంచి 60 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం
- పలు జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసిన వాతావరణ శాఖ

- మిగతా2లో



## నేటి నుంచి తెలంగాణలో చికెన్ దుకాణాలు బంద్..

- పౌల్ట్రీ కంపెనీలు మార్జిన్‌లు పెంచాలని చికెన్ షాపు యజమానుల డిమాండ్
- ఇటీవల గతంలో కంటే మార్జిన్‌లు తగ్గించారని ఆవేదన
- కిలో చికెన్‌పై రూ.30 మార్జిన్ ఇవ్వాలని డిమాండ్

- మిగతా2లో



## ఎడిటర్ వ్యూ

# వంట గ్యాస్ సిలిండర్ల కొరత తీరేనా?

మారుమూల పల్లెల నుండి మొదలుకొని పేరు మోసిన పట్టణాల్లో సైతం గ్యాస్ సిలిండర్ల వాడకం విరివిరిగా కొనసాగుతుంది. కానీ ఇప్పుడున్న విపత్కర పరిస్థితుల్లో గ్యాస్ సిలిండర్ల వాడకదారులకు చుక్కలు కనిపిస్తున్నాయి. గ్యాస్ వినియోదారుల అవస్థలు అంత పట్టకుండా ఉండే పరిస్థితులు నేడు దాపరించాయి. ప్రస్తుతం ప్రపంచంలోని కొన్ని ప్రాంతాల్లో యుద్ధాలు జరుగుతుండడమే వంటగ్యాస్ కొరతకు ప్రధాన కారణంగా చెప్పుకోవచ్చు. ఈ యుద్ధాల వల్ల గ్యాస్ ఉత్పత్తుల్లో, అంతర్జాతీయ సరఫరా ప్రభావితం అవుతుంది. రష్యా , ఉక్రెయిన్, ఇజ్రాయెల్ వంటి దేశాల నుండి ఖఉ, నాచురల్ గ్యాస్, కొద్దిపాటి పెట్రోలియం ఉత్పత్తుల సరఫరా క్రమంగా తగ్గిపోతుంది. దీనివల్ల విదేశీ మార్కెట్లో ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. సరఫరా తగ్గుముఖం పట్టడం వల్ల గ్యాస్ సిలిండర్ డిమాండ్‌పై తీవ్రమైన ఒత్తిడి పెరుగుతుంది. భారతదేశంలో ఒఖఉ గ్యాస్ దిగుమతి ఆధారిత వనరుగా ఉంది. తద్వారా కొన్ని దేశాల నుండి ఒఖఉ గ్యాస్ సరఫరా నిలిచిపోయే ఆస్కారం ఉంది. దీనివల్ల ఒఖఉ గ్యాస్ కొరత గణనీయంగా పెరుగుతూ వస్తుంది. ప్రస్తుతం సామాన్య కుటుంబాలు, గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ప్రజానీకం గ్యాస్ సిలిండర్ల సరఫరా పూర్తిస్థాయిలో లేక సతమతమవుతున్నారు. వృద్ధులు, నిరాక్షరాస్యులు ఎలా గ్యాస్ బుక్ చేసుకోవడం తెలియని పరిస్థితి ఆగమ్యగోచరంగా మారింది. స్థానిక ఒఖఉ డీలర్ల వద్ద నిల్వలు తగ్గడం వల్ల ఫోన్ లేదా ఆన్లైన్ బుకింగ్ ద్వారా గ్యాస్ సిలిండర్లు అందుబాటులోకి రావడం చాలా కష్టంగా మారింది. కొన్ని ప్రాంతాల్లో కనీసం బుక్ కావడం కూడా ఒక సవాలుగా దాపరించింది. టోల్ ఫ్రీ నెంబర్, ఐవిఆర్ఎస్, యాప్, ఇలా ఎన్నో రకాలుగా ఉన్న ప్రత్యామ్నాయాల ద్వారా కూడా ప్రయత్నం చేసినా బుక్ కావడం లేదని ప్రజలు వాపోతున్నారు. పట్టణ ప్రాంతాల్లో కంటే గ్రామీణ ప్రాంతాల్లో కొరత అధికంగా ఉంది అనడంలో ఆశ్చర్యం లేదు. ఇలాంటి దయనీయమైన పరిస్థితుల్లో చాలామంది ప్రజలు మళ్ళీ పూర్వ కాలపు విధానాల ఏర్పాట్ల వైపు మొగ్గుచూపుతున్నారు. వంట చెరుకు, గోబర్ గ్యాస్, విద్యుత్ వాడకపు సాధనాలను వినియోగిస్తూ వంట చేసుకుంటున్నారు. భవిష్యత్తులో ఒఖఉ మార్కెట్‌పై అనూహ్య ప్రభావాలు సంభవించే అవకాశం లేకపోలేదు. ముఖ్యంగా ఇలానే యుద్ధం కొనసాగితే ధరలు అనియంత్రితంగా పెరిగే అవకాశం ఉంది. గ్రామీణ ప్రాంతాల్లో డీలర్ల వద్ద స్టాక్ తక్కువ ఉండడం వలన గ్యాస్ సిలిండర్ల ధర విషయంలో చేతివాటం చూపిస్తున్నారు. వాణిజ్య కేంద్రాలైన హోటల్, రెస్టారెంట్లు, హాస్టల్స్ యాజమాన్యాలతో కుమ్మక్కై గ్యాస్ సిలిండర్లను వారికి నచ్చిన ధరలతో సరఫరా చేస్తూ గృహ వినియోగదారులకు మొండి చేయి చూపిస్తున్నారు. దేశవ్యాప్తంగా ఇలాంటి సంఘటనలు చాలా చోట్ల జరుగుతున్నాయి. ప్రభుత్వ యంత్రాంగం ఇలాంటి విషయాల పట్ల కఠిన చర్యలు తీసుకోవాలి. ఎప్పటికప్పుడు డిస్ట్రిబ్యూటర్ల కేంద్రాలను పర్యవేక్షిస్తూ స్టాక్ రికార్డులను పరిశీలించాలి. డిస్ట్రిబ్యూటర్ల కేంద్రాల వద్ద సామాన్య ప్రజలు తమ పనులను వదులుకొని గంటల తరబడి వేచి ఉండి ప్రాధేయపడిన వారికి సరైన సమాధానం చెప్పే నాధుడు కరువయ్యాడు. ప్రభుత్వ అధికారులు వినియోగదారుల పరిస్థితులను వారి సమస్యలను దృష్టిలో పెట్టుకొని కార్యాచరణ చేయాల్సిన అవసరం ఉంది. వినియోగదారుల సమస్యల పరిష్కారం కోసం ఫిర్యాదు నెంబర్లపై ప్రజలకు అవగాహన కల్పించాలి.

## కాంగ్రెస్ నేతలు రాజకీయ రాబందుల్లా తయారయ్యారు

- మొదటి పేజి తరువాయి

అస్థిరతను ఎదుర్కొంటున్నాయి. డీజిల్, పెట్రోల్, గ్యాస్ సమస్యలతో సతమతమవు తున్నాయి. అయితే, మన విజయవంతమైన విదేశాంగ విధానం, ప్రజల ఐక్యత వల్ల భారత్ ఈ పరిస్థితులను అదుపులో ఉంచగలిగింది" అని ఆయన వివరించారు. చిన్న దేశాల నుంచి అగ్రరాజ్యాల వరకు ఇంధన ధరలు 10 నుంచి 25 శాతం పెరిగాయని, కానీ భారత్ మాత్రం ఆ భారాన్ని ప్రజలపై పడనీయడం లేదని తెలిపారు. ఈ వాస్తవాలను కాంగ్రెస్ చూడలేకపోతోందని మోదీ విమర్శించారు. "దేశానికి ఐక్యత అవసరమైన ఈ సమయంలో కొందరు రాజకీయాలు చేస్తున్నారు. ఇందులో కాంగ్రెస్ ముందుంది. ధైర్యం చెప్పాల్సిన చోట భయాన్ని, వదంతులను వ్యాపింపజేస్తున్నా రు. రాజకీయ రాబందుల్లా దేశంలో గందరగోళం కోసం ఎదురుచూస్తూ, ఎన్నికల లబ్ధి పొందాలని చూస్తున్నారు" అని ఆయన తీవ్రంగా ఆక్షేపించారు. ఇంధన ధరల విషయంలోనూ ప్రజలను క్యూలలో నిలబెట్టి లబ్ధి పొందాలని కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని ఆరోపించారు. ఈ సందర్భంగా డీసా ఎయిర్‌బేస్‌ను ప్రారంభించడంపై మోదీ సంతోషం వ్యక్తం చేశారు. "ఈ ఎయిర్‌బేస్ అంతర్జాతీయ సరిహద్దుకు కేవలం 130 కిలోమీటర్ల దూరంలో ఉంది. దేశ భద్రతకు ఇది చాలా కీలకం" అని ఆయన పేర్కొన్నారు. తాను గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే ఈ ప్రాజెక్టుకు భూసేకరణ జరిగిందని గుర్తుచేశారు. "అప్పుడు ఢిల్లీలో అధికారంలో ఉన్నవారికి గుజరాత్‌పై ఎందుకో ద్వేషం. ఏళ్ల తరబడి ఫైళ్లను తొక్కిపెట్టి ప్రాజెక్టును అడ్డుకున్నారు. మీరు నన్ను ఢిల్లీకి పంపిన తర్వాత ఆ ఫైళ్లను బయటకు తీసి, ఈ ఎయిర్‌బేస్‌ను పూర్తి చేశాను" అని మోదీ తెలిపారు. ఈ ఆలస్యానికి కాంగ్రెస్ వైఖరే కారణమని, దేశ భద్రత విషయంలో వారి ప్రవర్తనను జాతి ఎప్పటికీ క్షమించదని అన్నారు. ఇటీవల ఢిల్లీలో జరిగిన గ్లోబల్ ఏఐ సమ్మిట్‌లో ప్రపంచ దేశాలు భారత్‌ను ప్రశంసిస్తుంటే, కాంగ్రెస్ నేతలు మాత్రం దేశ ప్రతిష్ఠను దెబ్బతీయాలని చూశారని మోదీ ఆరోపించారు. భారత్‌కు వ్యతిరేకంగా మాట్లాడే శక్తుల మాదిరిగా కాంగ్రెస్ మాట్లాడుతోందని విమర్శించారు. కోవిడ్ మహమ్మారి సమయంలో చూపిన ఐక్యతను ఇప్పుడు కూడా ప్రదర్శించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఉత్తర గుజరాత్ అభివృద్ధికి దోహదపడే ఈ ప్రాజెక్టుల ప్రారంభోత్సవం, దేశీయ, అంతర్జాతీయ సవాళ్లను భారత్ ఎలా ఎదుర్కొంటుందో చెప్పడానికి నిదర్శనమని ఆయన తన ప్రసంగాన్ని ముగించారు.

## ఇది లక్షద్వీప్ కాదు... వైజాగ్!

- మొదటి పేజి తరువాయి

రాష్ట్ర పర్యాటక రంగానికి కొత్త ఊపు తెచ్చే ఈ వీడియో ఇప్పుడు నెటిజన్లను విశేషంగా ఆకట్టుకుంటోంది. ఈ ప్రచార వీడియోలో ఏపీలోని పలు సుందర ప్రదేశాలను దేశంలోని ఇతర ప్రముఖ పర్యాటక కేంద్రాలతో పోల్చి చూపించారు. "ఇది లక్షద్వీప్ కాదు వైజాగ్... సిక్కిం కాదు కైలాసగిరి... సుందర్ బన్స్ కాదు కోరింగ... తమిళనాడు కాదు సింహాచలం... గోవాలోని బాగా బీచ్ కాదు రుషికొండ బీచ్... ఇది కేరళ కాదు కోనసీమ... ఇది ఆంధ్రప్రదేశ్" అంటూ సాగే ఈ వీడియో రాష్ట్రంలోని ప్రకృతి రమణీయతను కళ్లకు కడుతోంది. ఈ వీడియోతో పాటు లోకేశ్ ఒక సందేశాన్ని కూడా పోస్ట్ చేశారు. "పవిత్ర ఆలయాల్లోని మంత్రోచ్ఛారణల నుంచి అంతులేని సముద్ర తీరం వరకు, కాలుష్యానికి దూరంగా ఉన్న కొండల అందాల వరకు ఆంధ్రప్రదేశ్ ఆత్మకు ఓ గొప్ప ప్రయాణం లాంటిది. ఇక్కడ ప్రకృతి, ఆధ్యాత్మికత, అవకాశాలు అన్నీ ఒకేచోట సంగమిస్తాయి. రండి, ఆంధ్రప్రదేశ్ మ్యాజిక్‌ను అనుభూతి చెందండి" అని ఆయన తన పోస్టులో పేర్కొన్నారు.

# ఏపీలో చేనేతలకు 'పవర్' గిఫ్ట్... నేటి నుంచే!

ఆంధ్రప్రదేశ్‌లోని చేనేత కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం చారిత్రాత్మక కానుక అందించింది. ఎన్నికల ముందు ఇచ్చిన హామీని నెరవేరుస్తూ, ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం చేనేతలకు ఉచిత విద్యుత్ పథకాన్ని అమలు చేయాలని నిర్ణయించింది. ఈ పథకం ఏప్రిల్ 1 నుంచి రాష్ట్రవ్యాప్తంగా అమల్లోకి రానుంది. దీని కింద చేనేత మగ్గాలకు నెలకు 200 యూనిట్లు, పవర్‌లూమ్‌లకు (మరమగ్గాలకు) 500 యూనిట్ల వరకు విద్యుత్‌ను ఉచితంగా సరఫరా చేయనున్నారు. విద్యుత్ ఛార్జీల భారాన్ని తగ్గించి, సంక్షోభంలో ఉన్న చేనేత వృత్తికి అండగా నిలవడమే ఈ పథకం ప్రధాన లక్ష్యం. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 1,04,488 చేనేత కుటుంబాలకు ప్రత్యక్షంగా ప్రయోజనం చేకూరనుంది. వీరిలో సుమారు 93,000 చేనేత మగ్గాల కుటుంబాలు, 11,488 పవర్‌లూమ్ కుటుంబాలు ఉన్నాయి. ఈ పథకం అమలు కోసం ప్రభుత్వం ఏటా సుమారు రూ. 150 కోట్లు ఖర్చు చేయనుంది. ఈ రాయితీ ద్వారా ప్రతి చేనేత కార్మికుడి కుటుంబానికి ఏడాదికి రూ. 8,640 ఆదా కానుండగా, ఒక్కో పవర్‌లూమ్ యూనిట్‌కు ఏటా రూ. 21,600 వరకు ఆర్థిక వెసులుబాటు లభిస్తుంది. ముడిసరుకు, రంగుల అద్దకం, నేత పనులకు విద్యుత్ అత్యవసరం కావడంతో, ఈ ఉచిత సరఫరా వారి ఉత్పత్తి వ్యయాన్ని గణనీయంగా తగ్గించనుంది.
ఉచిత విద్యుత్ పథకంతో పాటు, చేనేత రంగాన్ని ఆదుకునేందుకు ప్రభుత్వం మరిన్ని కీలక చర్యలు చేపట్టింది. అధికారంలోకి వచ్చిన వెంటనే నేతన్నలకు ఇచ్చే పెన్షన్‌ను రూ. 4 వేలకు పెంచింది. దీంతో పాటు రూ. 5 కోట్ల విలువైన థ్రిఫ్ట్ ఫండ్ నిధులను సహకార సంఘాలకు విడుదల చేసింది. ఆధునిక యంత్రాల కొనుగోలుపై 90 శాతం రాయితీ, ముడిసరుకులపై 15 శాతం సబ్సిడీ వంటి ప్రోత్సాహకాలను అందిస్తోంది. చిన్న తరహా క్లస్టర్ల అభివృద్ధికి రూ. 10.44 కోట్లు కేటాయించింది. అంతేకాకుండా, చేనేత ఉత్పత్తులను నేరుగా వినియోగదారులకు చేర్చేందుకు అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ వంటి ఆన్‌లైన్ వేదికలతో మార్కెటింగ్ సదుపాయం కల్పిస్తోంది. తాజాగా ఉచిత విద్యుత్ పథకాన్ని అమలు చేయడం ద్వారా చేనేత కార్మికుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ప్రభుత్వం మరో ముందడుగు వేసింది.

## ఏపీ రాజధానిగా అమరావతికి చట్టబద్ధత...

ఆంధ్రప్రదేశ్ ఏకైక రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పించే దిశగా కీలక పరిణామం చోటుచేసుకోనుంది. 'ఆంధ్రప్రదేశ్ పునర్విభజన (సవరణ) బిల్లు 2026'ను (ఏప్రిల్ 1) బుధవారం లోక్‌సభలో ప్రవేశపెట్టనున్నారు. ఈ బిల్లు ద్వారా 2014 నాటి ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టానికి సవరణ చేసి, రాష్ట్ర నూతన రాజధానిగా 'అమరావతి' పేరును అధికారికంగా చేర్చనున్నారు. ఈ బిల్లు ద్వారా పునర్విభజన చట్టంలోని సెక్షన్ 5, సబ్-సెక్షన్ (2)కు సవరణ చేయనున్నారు. ప్రస్తుతం ఈ సెక్షన్‌లో ఉన్న... 'రాష్ట్రానికి ఒక కొత్త రాజధాని ఉంటుంది' (and there shall be a new capital) అనే వాక్యం స్థానంలో 'అమరావతి కొత్త రాజధానిగా ఉంటుంది' (and Amaravati shall be the new capital)... అని చేర్చనున్నారు. అంతేకాకుండా, 'అమరావతి' అనే పదంలో ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ (ఝాజ=ణూ) చట్టం, 2014 ప్రకారం నోటిఫై చేసిన రాజధాని నగర ప్రాంతాలు కూడా కలిసి ఉంటాయని ఈ సవరణలో స్పష్టంగా వివరించనున్నారు. ఈ సవరణ జూన్ 2, 2024 నుంచే అమల్లోకి వచ్చినట్లుగా పరిగణించనున్నట్లు బిల్లులో పేర్కొనడం గమనార్హం. రాష్ట్రంలో టీడీపీ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అమరావతిని ఏకైక రాజధానిగా నిలబెట్టేందుకు కృషి చేస్తోంది. ఇందులో భాగంగా, మార్చి 28న ఆంధ్రప్రదేశ్ శాసనసభ ప్రత్యేక సమావేశంలో ఒక తీర్మానాన్ని ఆమోదించింది. పునర్విభజన చట్టంలోని సెక్షన్ 5ను సవరించి 'అమరావతి' పేరును అధికారికంగా చేర్చాలని ఆ తీర్మానంలో కేంద్రాన్ని కోరింది. 2022 మార్చి 3న హైకోర్టు ఇచ్చిన ఆదేశాల్లోని సలహా మేరకే ఈ మార్పులు చేస్తున్నట్లు అసెంబ్లీ తీర్మానంలో పేర్కొన్నారు. అసెంబ్లీలో ఆమోదించిన ఈ తీర్మానాన్ని స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు.. రాజ్యసభ ఛైర్మన్, లోక్‌సభ స్పీకర్, కేంద్ర హోంమంత్రి, కేంద్ర హోంశాఖ కార్యదర్శి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులకు పంపించారు. రాష్ట్ర ప్రభుత్వ విజ్ఞప్తి మేరకు కేంద్రం ఈ బిల్లును తీసుకురానుండడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ సవరణ బిల్లుతో ఆంధ్రప్రదేశ్ రాజధాని విషయంలో నెలకొన్న సందిగ్ధతకు చట్టపరంగా తెరపడుతుందని, అమరావతికి తిరుగులేని చట్టబద్ధ హోదా లభిస్తుందని ప్రభుత్వం భావిస్తోంది.

### పవన్ కల్యాణ్ శాఖకు జాతీయ స్థాయిలో అవార్డుల పంట..

## 24వ స్థానం నుంచి అగ్రస్థానానికి ఏపీ

ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ శాఖ జాతీయ స్థాయిలో సత్తా చాటింది. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నేతృత్వం వహిస్తున్న ఈ శాఖకు ఏకంగా ఐదు జాతీయ పురస్కారాలు లభించాయి. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, స్థానిక సంస్థల బలోపేతం, సేవల విస్తరణలో కనబరిచిన అత్యుత్తమ పనితీరుకు గానూ కేంద్ర గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ శాఖ ఈ అవార్డులను ప్రకటించింది. వివరాల్లోకి వెళితే... రాష్ట్రీయ గ్రామస్వరాజ్ అభియాన్, జల్ సంచయ్-జన్ భాగీదారి అనే రెండు కీలక విభాగాల్లో ఏపీ దేశంలోనే ప్రథమస్థానంలో నిలిచింది. మరో విభాగంలో ద్వితీయ స్థానం, ఇంకో రెండు విభాగాల్లో తృతీయ స్థానం దక్కించుకుని మొత్తం ఐదు అవార్డులను కైవసం చేసుకుంది. గ్రామ పంచాయతీలను స్వయం సమృద్ధిగా తీర్చిదిద్దడం, ప్రణాళికాబద్ధమైన అభివృద్ధిని ప్రోత్సహించే రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ అభియాన్‌లో ఏపీ పనితీరు విశేషంగా మెరుగుపడింది. గత ప్రభుత్వ హయాంలో ఇదే విభాగంలో 24వ స్థానంలో ఉన్న రాష్ట్రం, ఇప్పుడు దేశంలోనే మొదటి స్థానంలో నిలవడం గమనార్హం. అలాగే, తక్కువ ఖర్చుతో వర్షపు నీటిని నిల్వ చేసే పద్ధతులను ప్రోత్సహించే 'జల్ సంచయ్ - జన్ భాగీదారీ' కార్యక్రమంలోనూ ఏపీ అగ్రస్థానాన్ని కైవసం చేసుకుంది. డిప్యూటీ సీఎంగా బాధ్యతలు స్వీకరించిన పవన్ కల్యాణ్ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, అటవీ, పర్యావరణం,
సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖలను పర్యవేక్షిస్తున్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పన, తాగునీటి సౌకర్యాలపై ఆయన ప్రత్యేక దృష్టి సారించారు. ఇందులో భాగంగానే 'పల్లెపండుగ 1.0', 'పల్లెపండుగ 2.0' వంటి కార్యక్రమాలను ప్రారంభించారు. రాష్ట్రవ్యాప్తంగా రికార్డు స్థాయిలో గ్రామసభలు నిర్వహించి, ప్రజల నుంచి నేరుగా వినతులు స్వీకరించారు.
గ్రామసభలలో వచ్చిన విజ్ఞప్తుల ఆధారంగా 'పల్లెవెలుగు' కార్యక్రమాన్ని చేపట్టి గ్రామాల్లో రోడ్లు, డ్రైనేజీలు, తాగునీటి సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటున్నారు. ఈ క్రమంలోనే శాఖ పనితీరు గణనీయంగా మెరుగుపడి, జాతీయ స్థాయిలో ఈ పురస్కారాలు దక్కడం విశేషం.

## బందరులో ఒక బఫూన్ ఉన్నాడు

రాష్ట్ర ఎక్సైజ్, గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, వైసీపీ నేత, మాజీ మంత్రి పేర్ని నానిపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. అక్రమాలకు పాల్పడితే ఎంతటి వారినైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదని ఆయన గట్టిగా హెచ్చరించారు. మంగళవారం మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా వైసీపీ అధినేత జగన్‌తో పాటు పేర్ని నానిని లక్ష్యంగా చేసుకుని ఆయన తీవ్ర విమర్శలు చేశారు. "బందరులో ఒక బఫూన్ ఉన్నాడు. షాడోలను అడ్డుపెట్టుకుని అక్రమంగా చెరువులు తవ్వించాడు. మడ అడవులను సైతం ఆక్రమించి చెరువులుగా మార్చేశాడు" అని పేర్ని నానిని ఉద్దేశించి కొల్లు రవీంద్ర ఆరోపించారు. అధికారులను బ్లాక్ మెయిల్ చేసి భూములు దోచుకోవడానికి నాని ప్రయత్నిస్తున్నారని ధ్వజమెత్తారు. కూటమి ప్రభుత్వంలో ఇలాంటి అక్రమాలకు తావులేదని స్పష్టం చేశారు. తప్పు చేస్తే ఎవరినీ ఉపేక్షించవద్దని ఇప్పటికే అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశామని మంత్రి తెలిపారు.

### క్వాంటం అప్లికేషన్లతో ఆంధ్రప్రదేశ్ కే

# తొలి ప్రయోజనాలు

- మొదటి పేజి తరువాయి

ఇప్పుడు క్వాంటం నిపుణులను తీర్చిదిద్దేందుకు వైసర్, ఐబీఎం వంటి సంస్థల భాగస్వామ్యంతో యువతకు శిక్షణ ఇస్తున్నామని తెలిపారు.

**'మేడ్ ఇన్ అమరావతి' క్వాంటం హార్డ్ వేర్ లక్ష్యం**

రాబోయే రెండేళ్లలో 'మేడ్ ఇన్ అమరావతి' బ్రాండ్‌తో క్వాంటం కంప్యూటింగ్ పరికరాలను తయారు చేయడమే లక్ష్యంగా పనిచేయాలని ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. క్వాంటం హార్డ్ వేర్, క్రయోజనిక్స్, అల్గారిథమ్స్ వంటివాటిని దిగుమతి చేసుకోకుండా, అమరావతి క్వాంటం వ్యాలీలోనే దేశీయంగా ఉత్పత్తి చేసేలా కార్యాచరణ చేపట్టాలని సూచించారు. 2030 నాటికి ప్రపంచంలోని 5 గ్లోబల్ క్వాంటం హబ్స్‌లో ఒకటిగా ఏపీని తీర్చిదిద్దాలని, ఇందుకు అవసరమైన మౌలిక సదుపాయాలు, హార్డ్ వేర్ ఎకోసిస్టంను ఏక్యూవీలో ఏర్పాటు చేయాలని సమావేశంలో నిర్ణయించారు. రాజధాని అమరావతిలో నిర్మిస్తున్న 8 టవర్లలో క్వాంటం కంప్యూటింగ్ సెంటర్‌తో పాటు స్టార్టప్‌లు, పరిశోధనలకు అవకాశం కల్పిస్తామని సీఎం హామీ ఇచ్చారు. ఈ ప్రణాళికలో భాగంగా, దేశంలోనే తొలి ఓపెన్ క్వాంటం కంప్యూటర్‌ను ఏప్రిల్ 14వ తేదీన అమరావతిలో అందుబాటులోకి తీసుకురానున్నట్లు క్యూబిట్ ఫోర్స్ సంస్థ డైరెక్టర్ వెంకట్ సుబ్రమణ్యన్, ఎస్ఆర్ఎం యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ సతీష్ కుమార్ ఈ సమావేశంలో ముఖ్యమంత్రికి తెలిపారు. విద్యార్థులు, పరిశోధకులు టెస్టింగ్ కోసం ఈ కంప్యూటర్ అందుబాటులో ఉంటుందని వారు వివరించారు.
క్వాంటం టెక్నాలజీతో అమరావతి భవిష్యత్ నగరంగా, అత్యుత్తమ నివాసయోగ్య నగరంగా మారుతుందని చంద్రబాబు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ బృహత్తర లక్ష్య సాధనకు అవసరమైన సాంకేతికత, భాగస్వామ్యం అందించాలని జాతీయ క్వాంటం మిషన్‌ను ఆయన కోరారు.

## తెలంగాణలో ఐదు రోజుల పాటు వర్షాలు

తెలంగాణ రాష్ట్రంలో ఐదు రోజుల పాటు వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఈరోజు, రేపు రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వడగళ్ల వాన కురిసే అవకాశం ఉందని తెలిపింది. గంటకు 50 నుంచి 60 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ఈరోజు, రేపు పలు జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసింది. ఆదిలాబాద్, అసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్, కామారెడ్డి, సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసింది. రేపు కామారెడ్డి, సంగారెడ్డి,ద
మెదక్, వికారాబాద్ జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసింది. హైదరాబాద్ నగరంలో ఆకాశం మేఘావృతమై ఈరోజు, రేపు తేలికపాటి నుంచి మోస్తరు వర్షం కురిసే అవకాశముందని వెల్లడించింది.

## అమెరికా సాయం చేయదు.. మీ ఆయిల్ మీరే తెచ్చుకోండి

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మిత్రదేశాలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఇరాన్‌పై సైనిక చర్యలో అమెరికాకు సహకరించని దేశాలు, తమకు కావాల్సిన చమురును తామే తెచ్చుకోవాలని ఘాటుగా వ్యాఖ్యానించారు. ఈ మేరకు ఆయన తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ట్రూత్ సోషల్'లో ఒక పోస్ట్ పెట్టారు. "ఇరాన్‌ను దెబ్బతీసే చర్యల్లో పాల్గొనడానికి నిరాకరించిన యునైటెడ్ కింగ్‌డమ్ వంటి దేశాలకు నాదొక సూచన. మీకు రెండు మార్గాలున్నాయి. ఒకటి, మా దగ్గర పుష్కలంగా ఉన్న చమురును కొనుగోలు చేయండి. రెండు, కాస్త ధైర్యం తెచ్చుకుని హర్మూజ్ జలసంధికి వెళ్లి, మీకు కావాల్సిన చమురును మీరే తెచ్చుకోండి" అని ట్రంప్ తన పోస్ట్‌లో పేర్కొన్నారు. అంతేగాక మిత్రదేశాలు ఇకపై తమ కోసం తాము పోరాడటం నేర్చుకోవాలని హితవు పలికారు. "అమెరికా మీకు సాయం చేయడానికి రాదు. మాకు అవసరమైనప్పుడు మీరు ఎలాగైతే దూరంగా ఉన్నారో, మేమూ అలాగే ఉంటాం. ఇరాన్‌ను మేము ఇప్పటికే దెబ్బతీశాం. కష్టమైన పని పూర్తయింది. ఇక వెళ్లి మీ చమురును మీరే తెచ్చుకోండి" అని ట్రంప్ స్పష్టం చేశారు. అమెరికా, ఇజ్రాయెల్ దాడులు ప్రారంభించి నెల రోజులు దాటినా, ఇరాన్ ఇప్పటికీ హర్మూజ్ జలసంధిపై తన పట్టును కొనసాగిస్తోంది. ప్రపంచంలోని ఐదో వంతు చమురు రవాణా ఈ జలసంధి గుండానే జరుగుతుంది. ఇరాన్ దిగ్బంధనం కారణంగా అంతర్జాతీయంగా చమురు ధరలు విపరీతంగా పెరిగిపోయాయి. ఇది ప్రపంచ స్టాక్ మార్కెట్లను కుదిపేయడంతో పాటు అనేక నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలకు కారణమైంది.

## నేటి నుంచి తెలంగాణలో చికెన్ దుకాణాలు బంద్..

తెలంగాణ రాష్ట్రంలో రేపటి నుంచి చికెన్ దుకాణాలు బంద్ కానున్నాయి. పౌల్ట్రీ కంపెనీలు మార్జిన్‌లు పెంచే వరకు నిరవధిక బంద్ పాటిస్తామని చికెన్ షాప్ ఓనర్స్ అసోసియేషన్ హెచ్చరించింది. గతంలో కంటే మార్జిన్ ఇప్పుడు తక్కువగా ఇస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో పౌల్ట్రీ వాళు రిటైల్ దుకాణాలకు కిలోకు రూ. 26 మార్జిన్ ఇచ్చేవారని, గత ఇరవై ఏళు గా ఇదే మార్జిన్ ఇస్తున్నారని, ఇటీవల ఈ మార్జిన్ రూ. 16కు తగ్గించారని దుకాణ యజమానులు ఆందోళన వ్యక్తం చేశారు. కేజీ చికెన్ మార్జిన్ రూ. 30 ఇవ్వాలని ఓనర్స్ అసోసియేషన్ డిమాండ్ చేసింది. అందుకే మార్జిన్ పెంచే వరకు నిరవధిక బంద్‌కు పిలుపునిస్తున్నట్లు తెలిపింది. ప్రస్తుతం చికెన్ విక్రయాలపై వస్తున్న లాభాలు తక్కువగా ఉండటంతో షాపులు నిర్వహించడం కష్టంగా మారినట్లు అసోసియేషన్ నాయకులు చెబుతున్నారు. తక్కువ మార్జిన్ వల్ల వ్యాపారుల జీవనోపాధి సవాల్‌గా మారిందని అంటున్నారు. తమ సమస్యలు పరిష్కారమయ్యే వరకు నిరసన కొనసాగుతుందని తెలిపారు.

## మా పంటలు ఎండిపోతుంటే అక్రమంగా విద్యుత్ ఉత్పత్తి చేస్తారా?

శ్రీశైలం జలాశయంలో నీటి నిల్వలు తగ్గినా, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిబంధనలకు విరుద్ధంగా విద్యుత్ ఉత్పత్తి చేస్తోందని తెలంగాణ మంత్రి జూపల్లి కృష్ణారావు ధ్వజమెత్తారు. తెలంగాణలోని ఖమ్మం, నల్గొండ, పాలమూరు జిల్లాల్లో సాగునీరు అందక పంటలు ఎండిపోతుంటే మీరు విద్యుత్ ఉత్పత్తి ఎలా చేస్తారని ఏపీ సర్కారును ప్రశ్నించారు. ఏపీ ప్రభుత్వం కనీసం తాగడానికి కూడా నీళ్లు లేకుండా చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. జలాశయంలో నీటి మట్టం తక్కువగా ఉన్నప్పుడు విద్యుత్ ఉత్పత్తి నిలిపివేయాలనే స్పష్టమైన నిబంధనలు ఉన్నాయని జూపల్లి గుర్తు చేశారు. "ఉమ్మడి రాష్ట్రంలో 2012లో కూడా ఇలాగే అక్రమంగా నీటిని తరలించుకుపోయారు. నాడు మేము ధర్నా చేసి, హైకోర్టును ఆశ్రయిస్తే కోర్టు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది. ఇప్పుడు మళ్ళీ అదే పంథాను ఏపీ ప్రభుత్వం అనుసరిస్తోంది" అని ఆయన విమర్శించారు. శ్రీశైలం ప్రాజెక్టులో తెలంగాణకు 64 శాతం వాటా ఉందని, రైతుల హక్కులను కాలరాస్తే ఊరుకోబోమని జూపల్లి హెచ్చరించారు. "నీటి కేటాయింపులపై స్పష్టమైన జీవోలు ఉన్నాయి. సమాచారం అందలేదని చెప్పడానికి మీరేమైనా చదువురాని వాళ్లా?" అని ఆయన ఏపీ పాలకులను సూటిగా ప్రశ్నించారు. తెలంగాణ ప్రభుత్వం ఎప్పుడో విద్యుత్ ఉత్పత్తిని నిలిపివేసిందని, ఏపీ కూడా చట్టప్రకారం నడుచుకోవాలని హితవు పలికారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం శ్రీశైలంలో నీటి దోపిడీని పట్టించుకోకపోవడం వల్లే, ఏపీ ప్రభుత్వం ఇప్పుడు అలుసుగా తీసుకుంటోందని జూపల్లి ధ్వజమెత్తారు. ఇప్పటికైనా అక్రమంగా నీటిని తరలించడం ఆపకపోతే.. రైతాంగం, ప్రభుత్వం, కాంగ్రెస్ పార్టీ సమష్టిగా పోరాటం చేసి తమ హక్కులను కాపాడుకుంటామని ఆయన గట్టి వార్నింగ్ ఇచ్చారు. నీటి వాటాల విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని మంత్రి స్పష్టం చేశారు.

## ఒక్కడు... 27 బైకులు చోరీ చేశాడు!

- మొదటి పేజి తరువాయి

గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.
వివరాల్లోకి వెళితే, సోమవారం మధ్యాహ్నం ఒంగోలు వన్ టౌన్ సీఐ నాగరాజు తన సిబ్బందితో కలిసి మామిడిపాలెం సెంటర్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా, కొత్తపట్నం మండలం పాదర్తి గ్రామానికి చెందిన అద్దేటి ఏడుకొండలు (35) అనే వ్యక్తి అనుమానాస్పదంగా కనిపించాడు. అతడిని ఆపి తనిఖీ చేయగా, దొంగిలించిన బైక్‌తో పాటు 1.175 కిలోల గంజాయి లభించింది. దీంతో అతడిని అదుపులోకి తీసుకుని విచారించగా అసలు నిజాలు బయటపడ్డాయి. చెడు వ్యసనాలకు డబ్బు అవసరం కావడంతో బైక్ దొంగతనాలను వృత్తిగా ఎంచుకున్నట్లు ఏడుకొండలు అంగీకరించాడు. ఒంగోలు, మద్దిపాడు, అద్దంకి, వినుకొండ, గుంటూరు, నరసరావుపేట, జి.కొండూరు పోలీస్ స్టేషన్ల పరిధిలో మొత్తం 27 బైకులు దొంగిలించినట్లు ఒప్పుకున్నాడు. అతని సమాచారం మేరకు పోలీసులు ఆయా బైకులను స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన గంజాయి విలువ సుమారు రూ. 12 వేలు ఉంటుందని అధికారులు తెలిపారు. నిందితుడిపై గతంలోనూ ఒంగోలు, గుంటూరులో పలు దొంగతనం కేసులు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. ఈ కేసును చాకచక్యంగా ఛేదించిన ఒంగోలు డీఎస్పీ ఆర్. శ్రీనివాసరావు, సీఐ నాగరాజుతో పాటు ప్రత్యేక బృందంలోని సిబ్బందిని ప్రకాశం జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు ప్రత్యేకంగా అభినందించారు. సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి, పక్కా ప్రణాళికతో నిందితుడిని పట్టుకున్నట్లు ఆయన తెలిపారు.

పెన్ పవర్
MARKAPURAM మార్కాపురం
మార్కాపురం - ప్రకాశం



# బాల కార్మిక వ్యవస్థ అంతమవుతుందా

## ప్రభుత్వాలు మారిన చట్టాలు ఎన్నివచ్చిన గుదిబండలే

## నేటి బాలలే రేపటి శ్రామికులుగా బాల కార్మికులు

**ఆర్ సి ఇంచార్జ్ యర్రగొండపాలెం పెన్ పవర్ మార్చి 31**

నేటి బాలలే రేపటి పౌరులు అనే నానుడి పాతమాట ప్రస్తుతంనేటి తరం బాలకార్మికులే రేపటితరం శ్రామికులుఅన్నట్లుగా ఎక్కడ చూసిన బాల కార్మికులు వారి భవితవ్యం బుగ్గిపాలు చేసుకుంటున్న దృశ్యాలు కనపడుతున్నాయి. పాఠశాలలకు వెళ్లి పలక బాలపాలతో, పుస్తకాలతో విద్యబుద్ధులు నేర్చుకోవలసిన వయస్సులో వారి చిన్ని చేతులు మసీపూసుకుంటూ, చేయరాని, చేతకాని పనులు చేస్తున్నాయి,బాలలందరు చదువుకోవాలని 14సంవత్సరాలబాల బాలికలు పనిచేయడాన్ని నిషేదిస్తు 1986లో అప్పటి కేంద్ర ప్రభుత్వం చైల్డ్ లేబర్ యాక్టును రూపొందించింది.ప్రమాదకరమైన పనులు, వెట్టిచాకిరీ పనులు చేయరాదని తేల్చి చెప్పింది.అంతటితో సమస్య పరిష్కారం అయినట్లు చేతులు దులుపుకుంది.మరల బాలల కార్మిక చట్టంలో కొన్ని సవరణలు చేసి హోటల్స్, టీ స్టాల్స్, రెస్టారెంట్, డాబాలలో ఇండ్లలో పనిచేయించుకోవడాన్ని ఈ చట్ట పరిధిలోకి తీసుకువచ్చారు.చట్టాన్ని అతిక్రమించినవారిపై శిక్షలు, జరిమానాలు కూడా నిర్ధారించింది.నేడు మనకు కనపడుతున్నదంతా బాల కార్మిక వ్యవస్తే.అధికారులకు నిత్యం బాల కార్మికులు పలుచోట్ల దర్శనం ఇస్తున్న చూసి చూడనట్లు పట్టించుకోమపోవడం గమనార్హం.ప్రస్తుతం వివిధ వ్యాపారసెంటర్లలో పదుల సంఖ్యలో బాల కార్మికులు దీన స్థితిలో కనిపించడం విశేషం.



**ప్రభుత్వ చర్యలు నామమాత్రమే**

14సంవత్సరాలబాల బాలికలను ఉచిత నిర్భంద విద్యను రాష్ట్ర ప్రభుత్వం అందించాలని రాజ్యాంగం చెబుతున్న, బాలకార్మికులకు విద్యబుద్దులు నేర్పటానికి అనేక పథకాలు ప్రవేశపెట్టిన,అవి అమలు అవుతున్న దాఖలాలు లేవు. సర్వశిక్ష అభియాన్, బడిబాట,రెసిడెంటల్ బ్రిడ్జి స్కూల్, మధ్యాహ్నం భోజన పథకం,నాన్ బ్రిడ్జి స్కూల్,లాంటి పథకాలు బాల కార్మిక వ్యవస్థను రూపు మాపడానికే.ఈ పథకాలకు ప్రభుత్వం లక్షలకు లక్షలు ఖర్చు పెడుతున్న ఇవ్వన్ని బూడిదలో పోసిన పన్నీరుల మారిపోయాయి.2002లెక్కల ప్రకారం జిల్లాలో 1,90, 047మంది బాల కార్మికులు వున్నారని లెక్క తేల్చరు.మరి ఆ లెక్కలు రెట్టింపు అయ్యాయె తగ్గు ముఖం పట్టాయే తెలియని విషయం.

**బాల కార్మిక వ్యవస్థలో వ్యవసాయాన్ని చేర్చాలి**

పశ్చిమ ప్రకాశం జిల్లాలో ఎక్కువగా బాల కార్మికులు వ్యవసాయ రంగంలో కనిపిస్తున్నారు. రోజు వారి కూలీలకు ఆశపడ్డ తల్లి తండ్రులు వారి మైనర్ పిల్లలను బొప్పాయి,మిర్చి, అరటి కాయల కోతలకు లారీలలో గొర్రెలను తరిలించినట్లు తీసుకు వెళుతున్నారు.చైల్డ్ లేబర్ యాక్టులో వ్యవసాయాన్ని చేర్చక పోవడం దురదృష్టకరం.దాదాపు 80శాతం మైనర్ బాల బాలికలు వ్యవసాయరంగంలో బాల రైతులుగా బ్రతుకిడుస్తున్నారు.ప్రభుత్వం బాలకార్మిక వ్యవస్థ నిర్ములన అంతం కోసం యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని, యన్ జి ఓ లు, స్వచ్ఛంద సంస్థలు ఇందుకు ఉద్యమంలాగా కృషి చేయాలని మేధావి వర్గం కోరుతుంది.

# చెత్త తరలింపు వాహనాలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే ఇంటూరి



**వలేటివారిపాలెం, పెన్ పవర్ మార్చి 31**

మండలంలోని శాఖవరం, వలేటివారిపాలెం, పోకూరు పంచాయతీలకు ట్రాక్టర్ ట్రక్కులు, 13 పంచాయతీలకు 14 ఆటోరిక్షాలను ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అందజేశారు. అలాగే చెత్తకు బదులుగా చిల్లర సరుకులు అందించే స్వచ్ఛరథాన్ని ఎమ్మెల్యే నాగేశ్వరరావు ప్రారంభించారు. పారిశుద్ధ్య సిబ్బంది వాహనాలను సక్రమంగా వినియోగిస్తూ ఎప్పటికప్పుడు పరిసరాలను పరిశుభ్రం చేయాలని ఆదేశించారు. గ్రామాలను చెత్తరహితంగా, పరిశుభ్రంగా తీర్చిదిద్దాలన్నదే స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛంద కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అన్నారు. ఇందుకోసం కూటమి ప్రభుత్వం ఆర్థిక సంఘం నిధులను పంచాయతీలకు సక్రమంగా విడుదల చేస్తుందన్నారు. జగన్ పాలనలో ఏ పనిచేయాలన్నా డబ్బులు ఉండేవి కావన్నారు. ప్రస్తుతం పంచాయతీ ఖాతాల్లో నిధులు దండిగా ఉన్నాయని, రోడ్లు, త్రాగునీరు, స్మశానాల అభివృద్ధి లాంటి మౌలిక వసతులకోసం ఖర్చుచేయాలని ఆయన సూచించారు. స్థానిక రెవిన్యూ సిబ్బంది నిర్లక్ష్యంపై ఫిర్యాదులు ఎక్కువగా వస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు . ఇకనైనా పనితీరు మార్చుకోవాలని హెచ్చరించారు. సక్రమంగా పనిచేస్తేనే ప్రజల్లో గుర్తింపు ఉంటుందన్నారు. రెవిన్యూలో ఖాళీగా ఉన్న పోస్టులను త్వరలోనే భర్తీ చేస్తామని చెప్పారు. కార్యక్రమం అనంతరం ఎమ్మెల్యే నాగేశ్వరరావు ప్రజలనుంచి అర్జీలు స్వీకరించి, వాటిని త్వరగా పరిష్కరించాలని అధికారులకు సూచించారు. అనంతరం స్వయంగా ట్రాక్టర్ నడిపి పార్టీ శ్రేణులను ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శంకరరావు, డిప్యూటీ తహసిల్దార్ మధుసూదన్ రావు, మండల స్పెషల్ ఆఫీసర్ ఎంతోటి చెన్నకేశవులు, మండల టిడిపి అధ్యక్షుడు మాదాల లక్ష్మీనరసింహం, సర్పంచ్ సాదు శ్రీలత, గ్రామపార్టీ అధ్యక్షుడు కాకుమాని ఆంజనేయులు, గ్రామ పెద్దలు దివి మోహన్ దాస్, గుత్తా మహేశ్వరరావు, వలేటి నరసింహం, కాకుమాని హర్ష, తిరుపతయ్య, కొంకా రమేష్, వలేటి మధు, అంజయ్య, ఖాజావలి, నాయబ్ రసూల్, కూనిపాలెం సర్పంచ్ రాజారమేష్, ప్రగడ శ్రీను, ఘట్టమనేని లక్ష్మీనరసింహం, బెంజిమన్, చెరువుపల్లి మాల్యాద్రి, వీరయ్య శిఖామణి, అన్ని గ్రామ పార్టీల అధ్యక్షులు, అనుబంధ సంఘాల కమిటీ సభ్యులు, నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి

## కలెక్టర్‌ను రంగనాయక స్వామి బ్రహ్మోత్సవాలకు ఆహ్వానించిన ఎమ్మెల్యే



**గిద్దలూరు పెన్ పవర్ మార్చి 31**

గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి మంగళవారం ఉదయం మార్కాపురం జిల్లా కలెక్టరేట్‌లో నూతనంగా జిల్లా కలెక్టర్ కలెక్టర్ గా బాధ్యతలు తీసుకున్న ఎం. విజయ సునీత ను మర్యాదపూర్వకంగా కలిశారు. నూతన జిల్లాగా బాధ్యతలు చేపట్టిన కలెక్టర్‌కు ఎమ్మెల్యే ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా గిద్దలూరు నియోజకవర్గంలోని పలు కీలక సమస్యలు, అభివృద్ధి పనులను ఎమ్మెల్యే కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా నియోజకవర్గ ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడం, పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను వేగవంతం చేయడంపై చర్చించారు. ప్రజల సమస్యల పట్ల సానుకూలంగా స్పందించిన కలెక్టర్, నియోజకవర్గ అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.

రంగనాయక స్వామి బ్రహ్మోత్సవాలకు ఆహ్వానం ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన రాచర్ల మండలం, జేపీ చెరువు పంచాయతీ పరిధిలోని నల్లమల అటవీ ప్రాంతంలో వెలసిన శ్రీ నెమలిగుండ్ల రంగనాయక స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలకు కలెక్టర్‌ను ఎమ్మెల్యే అశోకరెడ్డి సాదరంగా ఆహ్వానించారు. ఏప్రిల్ 2, 3, 4, 5 తేదీలలో ఈ ఉత్సవాలు వైభవంగా జరగనున్నాయని వివరించారు. నల్లమల అటవీ ప్రాంతంలో జరిగే ఈ బ్రహ్మోత్సవాలకు వివిధ జిల్లాల నుండి భక్తులు భారీగా తరలి వచ్చే అవకాశం ఉన్నందున, భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాలని ఎమ్మెల్యే కోరారు. తాగునీరు, పారిశుధ్యం, విద్యుత్, రవాణా సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కలెక్టర్‌కు విన్నవించారు.


**జేసీని ఆహ్వానించిన ఎమ్మెల్యే**

మార్కాపురం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ శ్రీ పులి శ్రీనివాసులు ను మర్యాదపూర్వకంగా కలిసి ఏప్రిల్ 2, 3, 4, 5 తేదీల్లో జరగనున్న శ్రీ నెమలిగుండ్ల రంగనాయక స్వామి వారి బ్రహ్మోత్సవాలకు గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ఆహ్వానించారు .ఏప్రిల్ 2నుండి 5 వరకు జరిగే ఈ బ్రహోత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు జె సి కి అశోక్ రెడ్డి తెలిపారు.



# రంగనాయకస్వామి బ్రహ్మోత్సవాలు ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ విష్ణువర్ధన్ రాజు , ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి





**గిద్దలూరు పెన్ పవర్ మార్చి 31**

రాచర్ల మండలం ,జేపీ చెరువు సమీపం లో నలమల్ల ప్రకృతి ఒడిలో, కొలువై ఉన్న పుణ్యక్షేత్రం శ్రీ నెమలిగుండ్ల రంగనాయక స్వామి వారి బ్రహ్మోత్సవాలకు రంగం సిద్ధమైంది. ఏప్రిల్ 2, 3, 4, 5 తేదీల్లో అత్యంత వైభవంగా జరగనున్న ఈ వేడుకలను, కనివిని ఎరుగని రీతిలో నిర్వహించేందుకు గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి నడుం బిగించారు. ఈ నేపథ్యంలో మంగళవారం జిల్లా ఎస్పీ శ్రీ విష్ణువర్ధన్ రాజు తో కలిసి ఎమ్మెల్యే క్షేత్రస్థాయిలో ఏర్పాట్లను పర్యవేక్షించారు. ముందుగా ఎమ్మెల్యే, ఎస్పీ కలిసి కలియుగ దైవం శ్రీ రంగనాయక స్వామివారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు ఎస్పీ , ఎమ్మెల్యే కు ఆలయమర్యాదలతో పూర్ణకుంభంతో స్వాగతం పలికి, స్వామివారి శేషవస్త్రాన్ని సమర్పించి ఆశీర్వచనాలు అందజేశారు. అనంతరం బ్రహ్మోత్సవాల కోసం జరుగుతున్న చలువ పందిళ్లు, క్యూ లైన్లు, వాహనాల పార్కింగ్ ప్రదేశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని, వేల సంఖ్యలో తరలివచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. భోజన సౌకర్యం, భక్తుల దాహార్తిని తీర్చేందుకు ప్రతి చోటా మంచినీరు, మజ్జిగ సౌకర్యం కల్పించాలని సూచించారు. అటవీ మార్గంలో ట్రాఫిక్ జాం కాకుండా, భక్తుల వాహనాలకు ఆటంకం కలగకుండా ఎస్పీ పోలీస్ యంత్రాంగానికి దిశానిర్దేశం చేశారు. అటవీ ప్రాంతం కావడంతో పోలీస్ శాఖ పూర్తిస్థాయిలో నిఘా ఉంచి, భక్తులకు భద్రత కల్పించనుంది. ఎమ్మెల్యే అశోక్ రెడ్డి ఈ బ్రహ్మోత్సవాలను కేవలం నియోజకవర్గ స్థాయిలోనే కాకుండా, రాష్ట్రస్థాయిలో గుర్తింపు వచ్చేలా ఆధ్యాత్మిక చింతనతో ప్లాన్ చేశారు. ఇప్పటికే రాష్ట్ర మంత్రులను, ప్రముఖ నాయకులను, ఉన్నత అధికారులను ఈ ఉత్సవాలకు ఆహ్వానించారు. నెమలిగుండ్ల క్షేత్రం యొక్క వైభవాన్ని రాష్ట్రం నలుమూలలకు చాటిచెప్పేందుకు ఆయన చూపిస్తున్న చొరవ పై భక్తజనం హర్షం వ్యక్తం చేస్తున్నారు. "భక్తుల సౌకర్యమే మా ప్రథమ ప్రాధాన్యత. స్వామివారి కృపతో బ్రహ్మోత్సవాలు దిగ్విజయంగా జరుగుతాయి. భక్తులు భారీగా తరలివచ్చి రంగనాయక స్వామి ఆశీస్సులు పొందాలని ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి భక్తజనులందరిని ఆహ్వానించారు. ఆధ్యాత్మిక వాతావరణం ఉట్టిపడేలా, భక్తి పారవశ్యం వెల్లివిరిసేలా సాగనున్న ఈ నాలుగు రోజుల వేడుకలకు నెమలిగుండ్ల క్షేత్రం ముస్తాబవుతోంది. ఈ కార్యక్రమంలో పోలీస్ యంత్రాంగం, ఆలయ కమిటీ సభ్యులు, మండల నాయకులు, తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

# స్మశానవాటికకు రక్షణ కల్పించండి

**తర్లపాడు పెన్ పవర్ మార్చి 31**

తర్లపాడు మండలం తాహాసిల్దార్, ఎంపీడీఓ లు చొరవచూపి సీతా నాగులవరం గ్రామంలోని ముస్లిం స్మశాన వాటికకు కాంపౌండ్ నిర్మాణం పూర్తి చేసి, కబ్జాదారుల నుండి ముస్లిమ్స్ స్మశాన వాటిక స్థలాన్ని రక్షణ కల్పించాలని ఉమ్మడి ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ డిపార్ట్మెంట్ చైర్మన్ డాక్టర్ షేక్ మహబూబ్ వలి కోరారు.మంగళవారం ఎంపీడీవో, తాహాసిల్దార్ లకు వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ముస్లిం మైనారిటీలకు సంక్షేమం కోసం 6090 కోట్ల నిధులను కేటాయించిందన్నారు. 2023 సంవత్సరంలో సీతా నాగులవరం గ్రామపంచాయతీ తీర్మానం ద్వారా 22/3 సర్వే నెంబర్లు ముస్లిమ్స్ స్మశాన వాటిక కోసం 13 సెంట్లు స్థలాన్ని కేటాయించారని గుర్తుచేశారు.ఆ స్మశాన వాటిక స్థలంలో ముస్లింలను ఖననం చేసి కూడా ఉన్నారన్నారు. కొంతమంది వ్యక్తులు తమ వ్యక్తిగత ప్రయోజనాల కోసం ఆ స్థలాన్ని వేరే విధంగా ఉపయోగించుకోవడం కోసం ప్రయత్నాలు చేస్తున్నారని తెలిపారు. మార్కాపురం జిల్లా కలెక్టర్ కి కూడా



ఈ అతిక్రమాలకు పాల్పడే వారిపై చర్యలు తీసుకొని ముస్లింల స్మశాన వాటిక స్థలాన్ని యధావిధిగా కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని పేర్కొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ప్రకాశం జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ సుభాని మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ

**ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఐపీఎస్.**

**పలు రికార్డులు, ఫైల్స్ తనిఖీ సిబ్బంది**

**పని తీరుపై ఆరా**

**నేరాల నియంత్రణ రోడ్డు భద్రతపై ప్రత్యేక దృష్టి**

**క్రికెట్ బెట్టింగ్ అరికట్టడంపై కట్టుదిట్టమైన చర్యలు**





**పెన్ పవర్, కంభం మార్చి 31:**

పోలీస్ స్టేషన్ స్థితిగతులు సిబ్బంది పని తీరును క్షేత్ర స్థాయిలో పరిశీలించడానికి కంభం పోలీస్ స్టేషన్ ను మంగళవారం జిల్లా ఎస్పీ ఆకస్మికంగా సందర్శించి, తనిఖీ నిర్వహించారు. ఈ తనిఖీలలో భాగంగా స్టేషన్ పరిసరాలు, వివిధ గదులు, విధుల్లో ఉన్న సిబ్బంది పనితీరు, డ్యూటీల కేటాయింపు, రిసెప్షన్ కౌంటర్ నిర్వహణ, ఫిర్యాదుల స్వీకరణ విధానం, రికార్డ్స్ మరియు తదితర అంశాలను పరిశీలించారు. కంభం పోలీస్ స్టేషన్ లో మొక్కల నాటి, ఆవరణ పరిశుభ్రంగా, పచ్చదనం ఆహ్లాదకరంగా ఉండేలా చూసుకోవాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో లా అండ్ ఆర్డర్, నేర నివారణ వ్యూహాలపై తీసుకుంటున్న చర్యలపై అధికారులను ఆరా తీసి పలు సూచనలు చేసారు. పెండింగ్ కేసులలో విచారణ త్వరగతిన పూర్తి చేయాలని, కేసుల విచారణకు చేపట్టవలసిన విధానం గురించి దిశానిర్దేశం చేశారు. నమోదైన కేసులను త్వరితగతిన పరిష్కారం అయ్యేలా చూడాలన్నారు. నేరాలు కట్టడికి గస్తి ముమ్మరం చేయాలని, అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా నిరంతర గస్తీ నిర్వహించేటట్లు, నైట్ బీట్ డ్యూటీ చేస్తున్న సిబ్బందిని తరచూ అప్రమత్తంగా చెయ్యాలని, డయల్ 112 ఫిర్యాదులు రాగానే వెంటనే స్టేషన్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని సమస్య ను పరిష్కరిశేచేటట్లు చూడాలన్నారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణకు ముందస్తు చర్యలు తీసుకోవాలని, ట్రాఫిక్ ను క్రమబద్ధీకరించాలని పోలీస్ అధికారులను ఎస్పీ ఆదేశించారు. పోలీసు స్టేషన్ కు ఫిర్యాదు చేయుటకు వచ్చే ఫిర్యాదులుదారులు పట్ల, మర్యాదపూర్వకంగా మాట్లాడి వారి యొక్క సమస్య తెలుసుకొని వెంటనే విచారణ చేసి బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని అధికారులకు ఎస్పీ సూచించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, జిల్లాలో నేరాల నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణ మరియు రోడ్డు భద్రతపై జిల్లా పోలీస్ శాఖ సమర్ధవంతంగా పనిచేస్తోందని తెలిపారు. బేసిక్ పోలీసింగ్, విజిబుల్ పోలీసింగ్, ఎన్‌ఫోర్స్‌మెంట్ చర్యలను పటిష్టంగా అమలు చేయడంతో శారీరక నేరాలు మరియు కేసులు తగ్గుముఖం పట్టాయని వెల్లడించారు.

రోడ్డు ప్రమాదాల నివారణ దృష్ట్యా ప్రతిరోజూ వాహనాలను తనిఖీ చేస్తున్నామని, ముఖ్యంగా బస్సులపై ప్రత్యేక దృష్టి సారిస్తూ వాటి ఫిట్‌నెస్, డ్రైవర్ లైసెన్స్, ఎగ్జిట్ డోర్స్, డ్రైవర్ ఆరోగ్య పరిస్థితి, ఫైర్ సేఫ్టీ వంటి అంశాలను క్రమం తప్పకుండా పరిశీలిస్తున్నామన్నారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ చర్యలను మరింత సమర్థవంతంగా అమలు చేయడానికి ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేసినట్లు తెలిపారు. ప్రయాణికులు అప్రమత్తంగా ఉండాలని, బస్సులో ఏవైనా అనుమానాస్పద పరిస్థితులు గుర్తించినట్లయితే వెంటనే కంట్రోల్ రూమ్‌కు కాల్ చేసి సమాచారం ఇవ్వాలని సూచించారు. అవసరమైతే రోడ్డు ట్రాన్స్‌పోర్ట్ అథారిటీకి తెలియజేసి తగిన చర్యలు తీసుకొని సర్దుబాటు చేయడం జరుగుతుందని తెలిపారు. అలాగే ప్రయాణికులు డ్రైవర్ పరిస్థితిని ఎప్పటికప్పుడు గమనిస్తూ జాగ్రత్తగా ప్రయాణించాలన్నారు. రోడ్డు భద్రత నియమాలను తప్పనిసరిగా పాటించాలని వాహనదారులకు,ప్రజలకు సూచించారు.

ఐపీఎల్ క్రికెట్ సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో దర్శి పోలీస్ స్టేషన్ పరిధిలో క్రికెట్ బెట్టింగ్‌కు పాల్పడిన అరుగురిని అరెస్ట్ చేసి జైలుకు పంపినట్లు, మరికొందరికి నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు. యువత, విద్యార్థులు బెట్టింగ్ వంటి అక్రమ కార్యకలాపాలకు దూరంగా ఉండాలని, క్రికెట్‌ను వినోదం కోసమే ఆస్వాదించాలని సూచిస్తూ పోలీస్ స్టేషన్ పరిధిలో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.

జిల్లా ఎస్పీ వెంట మార్కాపురం డిఎస్పి నాగరాజు, ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు, డిసిఆర్ బి ఇన్స్పెక్టర్ దేవ ప్రభాకర్, కంభం సీఐ కె.మల్లికార్జున్ రావు, ఎస్సై శివకృష్ణారెడ్డి మరియు సిబ్బంది ఉన్నారు.

## అంగన్వాడీలకు వేతనాలు పెంచాలి- సిఐటియు



**గిద్దలూరు పెన్ పవర్ మార్చి 31**

గిద్దలూరు ఎమ్మార్వో కార్యాలయం నుండి సిడిపిఓ కార్యాలయం వరకు అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ నిరసన ర్యాలీలో అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్ట్ అధ్యక్ష కార్యదర్శులు లు డి స్వర్ణ ఏ మునెమ్మ మాట్లాడుతూ ఎన్నికల కంటే ముందు తెలుగుదేశం కూటమి ప్రభుత్వం మేము అధికారంలోకి వస్తే అంగన్వాడీలకు వేతనాలు పెంచుతామని ఎన్నికల మ్యానిఫెస్టో పొందుపరిచి నేటికీ దాదాపు రెండు సంవత్సరాలు అవుతున్న అంగన్వాడీల సమస్యలు పరిష్కారం చేయకుండా కూటమి ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తుందని అన్నారు. సమస్యలు పరిష్కారం చేయాలని దశలవారీగా ఆందోళన చేస్తున్న అంగన్వాడీల పట్ల రాష్ట్ర ప్రభుత్వం చిన్న చూపు చూస్తుందని అంగన్వాడీల శక్తిని రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేస్తామన్నారు. అంగన్వాడీల సమస్య పరిష్కారం చేయకపోతే సమ్మె చేసేందుకైనా సిద్ధంగా ఉన్నామన్నారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు టి ఆవులయ్య మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అంగన్వాడీ లను, వివిధ ప్రభుత్వ పథకాలలో పనిచేస్తున్న స్కీమ్ వర్కర్స్ తోటి వెట్టి చాకిరి చేయించుకుంటుందని కనీస వేతనాలు పెంచకుండా కార్మికులను ఆర్థిక ఇబ్బందులకు గురిచేస్తుందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని కూటమి ప్రభుత్వం నిలబెట్టుకోవాలని లేనిపక్షంలో కార్మిక సంఘం ఐక్యం చేసి ఆందోళన చేస్తామన్నారు. కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్స్ యూనియన్ నాయకులు ఎన్ విజయ, డి సుజాత, రాధా ,లక్ష్మి దేవి, మన్నెమ్మ సి ఐ టి యు నాయకులు డి థామస్ తదితరులు పాల్గొన్నారు.

## బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా విజయం సాధించిన శేష శయనా రెడ్డి



**గిద్దలూరు పెన్ పవర్ మార్చి 31**

గిద్దలూరు బార్ అసోసియేషన్ (న్యాయవాదుల సంఘం) ఎన్నికల్లో అధ్యక్షునిగా పాలుగుళ్ళ నాగ శేష శయనా రెడ్డి విజయం సాధించారు. ఈయన తన ప్రత్యర్థి పరదేశి నిరంజన్ కుమార్ పైన భారీ మెజారిటీతో విజయం సాధించారు. ప్రధాన కార్యదర్శిగా భూతపాటి ఐజాక్ తన ప్రత్యర్థి ఉదయగిరి మల్లికార్జున రావు పైన భారీ మెజారిటీతో విజయం సాధించగా, కోశాధికారిగా షేక్ ఫాజిల్ తన ప్రత్యర్థి కాల్వ సత్య సులోచన పైన భారీ మెజారిటీ తో విజయం సాధించారు. ఈ ఎన్నికల్లో సీనియర్ న్యాయవాది యస్.వి. నాగేంద్ర బాబు ఎన్నికల అధికారిగా వ్యవహరించారు. అత్యంత ఉత్కంఠ భరితంగా గిద్దలూరు కోర్టు కాంప్లెక్స్ లో జరిగిన ఈ ఎన్నికల్లో ప్రత్యర్థులు భారీ మెజారిటీతో ఓడిపోవడం విశేషం. ఈ ఎన్నికల్లో ఉపాధ్యక్షునిగా ఆవులమంద తిరుమల ప్రసాద్, ఉప కార్యదర్శిగా చల్లగాలి పోలయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు . ఈ ఎన్నికలతో నూతన కార్యవర్గంగా ఏర్పడిన అధ్యక్షులు పాలుగుళ్ళ నాగ శేష శయనా రెడ్డి, ఉపాధ్యక్షులు ఆవులమంద తిరుమల ప్రసాద్, ప్రధాన కార్యదర్శి భూతపాటి ఐజాక్, ఉప కార్యదర్శి చల్లగాలి పోలయ్య, కోశాధికారి షేక్ ఫాజిల్, స్పోర్ట్స్ , కల్చరల్ కార్యదర్శి పాలుగుళ్ళ విజయ్ కుమార్ రెడ్డి, లైబ్రేరియన్ ఎమ్మె రైడర్ బాబు సీనియర్, జూనియర్ న్యాయవాదులు,, శ్రేయోభిలాషులు శుభాకాంక్షలు తెలిపారు. హ్యాట్రిక్ సాధించిన శేష శయనా రెడ్డి న్యాయవాది పాలుగుళ్ల నాగ శేష శయనా రెడ్డి గిద్దలూరు బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా వరుసగా మూడు సార్లు ఎన్నిక అయ్యి హ్యాట్రిక్ సాధించారు.

## జగనన్న కోసం సైనికుడిలపని చేస్తా

**ఆర్ సి ఇంచార్జి యర్రగొండపాలెం పెన్ పవర్ మార్చి 31**



బంగాళాఖాతాం లాంటి వైస్సార్సీపీ లొ కార్యకర్తగా, అభిమానిగా ఉండటం గొప్ప అదృష్టమని, జగనన్న కోసం కొన ఊపిరివరకు క్రియశీలక పాత్ర పోషించి జగనన్న సైనికుడిగా పార్టీ అభ్యున్నతికి పని చేస్తానని పెద్దారవీడు మండల సోషల్ మీడియా జనరల్ సెక్రటరీ తోట గురునాధం అన్నారు. మంగళవారం ఆయన పాత్రికేయులతో మాట్లాడుతు తనను నమ్మి సోషల్ మీడియా లొ పదవి ఇచ్చిన ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ నమ్మకాన్ని వమ్ము చేయనని, జగనన్న జెండే తన ఎజెండాగా పార్టీ కోసం పని చేస్తానని అన్నారు. ప్రస్తుత రాజకీయాలు భ్రష్టు పట్టాయని, ప్రజలు జగనన్న మళ్ళీ ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటున్నారని అన్నారు. వైస్సార్సీపీ నాయకులపై అధికారపక్షం ఎన్ని కుట్రలు చేసిన సంక్షేమ సారధి జగనన్నకు ప్రజల నుండి దూరం చేయలేరని అన్నారు. సోషల్ మీడియా లొ జగనన్న చేపట్టిన ప్రజా పాలనను ప్రజలకు తెలుపుతామని, యర్రగొండపాలెంలో తాటిపర్తి చంద్రశేఖర్ ను మళ్ళీ గెలిపించుకుంటామని తెలిపారు.

## ఓబీసీ మహిళా సబ్ కోటాపై అన్ని పార్టీలు మౌనం వీడాలి -జాడి శ్వేత

**గిద్దలూరు పెన్ పవర్ మార్చి 31**



2023 లో చేసిన మహిళా రిజర్వేషన్ చట్టానికి సవరణ చేసి, కేంద్రం 2029 నుండే అమలు జరపాలనుకోవడాన్ని స్వాగతిస్తున్నామని,కానీ గత మూడు దశాబ్దాలుగా ఓబీసీ సంఘాలు పోరాడుతున్న ఓబీసీ మహిళల ఉప-కోటా గురించి నోరెత్తకుండా అన్ని పార్టీలు మౌనం వహించడమేంటని,ఆంధ్ర ప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి జాడి శ్వేత సూటిగా ప్రశ్నించారు. “తాను ఓబీసీనే”అన్న ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలోని కేంద్ర ఎన్డీఏ కూటమి ప్రభుత్వం-పక్షాలకు గాని, అణగారిన వర్గాల ముఖ్యంగా ఓబీసీల అభ్యున్నతే మా లక్ష్యమనే కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా కూటమి పార్టీలు గానీ, మహిళా రిజర్వేషన్లలో ఓబీసీ మహిళల సబ్ కోటా గురించి ఎందుకు మాట్లాడడం లేదో- ఓబీసీల పట్ల వారికున్న చిత్తశుద్ధి ఏపాటిదో తెల్పాలన్నారు. దేశ జనాభాలో 50 శాతానికి పైగా ఉన్న ఓబీసీల ప్రధాన డిమాండ్లపై మౌనం వహించడం గాని- తాత్సారం చేయడం గాని పాలక-ప్రతిపక్షాలకు తగదన్నారు. పేద బడుగు శ్రామిక వర్గ రాజ్య స్థాపనే మా లక్ష్యమనే కమ్యూనిస్టు పార్టీలు కూడా ఈ విషయమై మాట్లాడకుండా మౌనం వహించటం ఆశ్చర్యం కలిగిస్తుందని ఆమె ఆవేదన వ్యక్తంచేశారు. ఓబీసీల ఓట్లతో గద్దెనెక్కే నేటి అన్ని పాలక-ప్రతిపక్ష పార్టీలు ఓబిసి మహిళలకు సామాజిక న్యాయం అందించాల్సిన బాధ్యతను విస్మరించడం అన్యాయమన్నారు.గత ప్రభుత్వాలన్నీ పెడచెవిన పెట్టినా ఈనాటి ఒక ఓబీసీ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వం లోని కేంద్ర ఎన్డీఏ కూటమి ప్రభుత్వం కూడా”నిమ్మకు నీరెట్టినట్లు”ఉండటం తగదన్నారు. రాష్ట్రంలో తమది బీసీల పార్టీ అంటే..కాదు తమదే అసలైన బీసీల పార్టీ అంటూ పోటీ పడే తెలుగుదేశం వైసీపీ జనసేన పార్టీలు మహిళా రిజర్వేషన్లలో ఓబీసీ మహిళలకు ఉప-కోటా ఇప్పించి సామాజిక న్యాయం అందించాల్సిన బాధ్యత లేదా అన్నారు. అందుకే రాష్ట్రంలోని డబల్ ఇంజన్ ప్రభుత్వ పక్షాలతో పాటు వైసీపీ కూడా ఈ అంశంపై మౌనం వీడి అన్ని పక్షాలు కేంద్రంపై ఒత్తిడి పెంచాలన్నారు. ఓబీసీ సంఘాల ఆశలు-ఆకాంక్షల మేరకు జనగణనతో పాటు సమగ్ర కుల గణన- నియోజకవర్గాల పునర్విభజనలతో పాటు ఓబిసి మహిళలకు సబ్ కోటా చట్ట సవరణలను ఈ పార్లమెంటు సమావేశాలలోనే చేసి,2029 నుండే నూతన మహిళా రిజర్వేషన్ చట్టాన్ని అమలు చేయాలని జాడి శ్వేత భారత ప్రభుత్వానికి పార్లమెంటుకు మొత్తం రాజకీయ వ్యవస్థకు విజ్ఞప్తి చేశారు. ఇంకా ఈ సమావేశంలో బి.సి. సంఘ నాయకులు ఓ.వెంకటయ్య యాదవ్, బి.సి.సంఘ గిద్దలూరు మండల అధ్యక్షుడు అద్దంకి. మధుసూధనరావు , వర్రా. భూపాల్, బాల చెన్నయ్య, బాలయ్య యాదవ్, తదితరులు పాల్గొని ప్రసంగించారు.

## టిడిపి నేత ముత్తుముల ఎల్లారెడ్డికి ఉగాది పురస్కారం



**కొమరోలు పెన్ పవర్ మార్చి 31**

కొమరోలు మండలం బాదినేని పల్లె పంచాయతీ టీడీపీ యూనిట్ ఇన్చార్జి ముత్తుముల ఎల్లారెడ్డికి ఉగాది పురస్కారం లభించింది. హైదరాబాదులోని రవీంద్ర భారతి లో మనం ఫౌండేషన్ వ్యవస్థాపకులు కడప గాండ్ల డాక్టర్ చక్రవర్తి యాదవ్ ఆధ్వర్యంలో శ్రీ పరాభవ నామ ఉగాది సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఆ సందర్భంగా స్వచ్ఛందంగా సేవలు అందిస్తున్న ఆధ్యాత్మికంగా సామాజికంగా ప్రజలతో కలిసి పని చేస్తున్నందుకు గుర్తింపుగా పలువురికి ఉగాది పురస్కారాలు అందించి అభినందించారు. ఆ సందర్భంగా కొమరోలు మండలం బాదినేని పల్లె పంచాయతీకి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు ఎల్లారెడ్డిని సన్మానించి 2026 సంవత్సరానికి ఉగాది పురస్కారం అందించి అభినందించారు .ఆ కార్యక్రమంలో పాల్గొన్న విశ్రాంత కలెక్టర్ లక్ష్మీకాంతం, ఎం వి రావు ఫౌండేషన్ అధినేత లీలామోహన్ కృష్ణ, మాజీ కేంద్ర మంత్రివర్యులు వేణుగోపాల చారి, విశ్రాంత జడ్జి మాల్యాద్రి ,న్యా కంబాల శివ లీలారెడ్డి ,సురభి శంకర శర్మ అష్టావధాని ,తదితరులు ఎల్లారెడ్డి తో పాటు పలువురు సంఘ సేవకులకు ఉగాది పురస్కారాలు అందించి అభినందించారు. తాను చేస్తున్న సామాజిక ఆధ్యాత్మిక సేవలను గుర్తించి తనను ఉగాది పురస్కారానికి ఎంపిక చేసి పురస్కారం అందించి అభినందించిన డాక్టర్ చక్రవర్తి యాదవ్ తో పాటు కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య అతిథులకు ఎల్లారెడ్డి ధన్యవాదాలు తెలిపారు. ఎల్లారెడ్డికి ఉగాది పురస్కారం లభించడం పట్ల గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి, కొమరోలు మండలంలోని తెలుగుదేశం పార్టీ నేతలు కార్యకర్తలు అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

## పారిశుద్ధ్యపు నిర్వహణ పట్ల ప్రత్యేక దృష్టి సారించాలి

### మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి

**పొదిలి, పెన్ పవర్, మార్చి 31**



మునిసిపల్ అధికారులు పారిశుద్ధ్యపు నిర్వహణ పట్ల ప్రత్యేక దృష్టి సారించాలని మార్కాపురం నియోజకవర్గ శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి ఆదేశించారు. మంగళవారం నాడు ఆయన పొదిలి మునిసిపల్ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ జరిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నారాయణరెడ్డి మాట్లాడుతూ పట్టణంలో పారిశుద్ధ్యపు నిర్వహణ పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. పొదిలి పట్టణంలో పారిశుద్ధ్యపు నిర్వహణ లోపాబోయిష్టంగా ఉందని ఆయన అసహనం వ్యక్తం చేశారు. పట్టణంలో పారిశుద్ధ్యపు పరిస్థితి అధికారులకు కనిపించడం లేదా అని ఎమ్మెల్యే నారాయణరెడ్డి అధికారులపై మండిపడ్డారు. పారిశుద్ధపు లోపం వల్లనే అంటూ వ్యాధులు ప్రబలే అవకాశం ఉంటుందని, అందువల్ల పట్టణంలో పారిశుద్ధ్యపు నిర్వహణ పట్ల మునిసిపల్ అధికారులు ఎటువంటి నిర్లక్ష్యం చూపించిన, బాధ్యులపై చర్యలు తప్పవని ఎమ్మెల్యే నారాయణరెడ్డి హెచ్చరించారు. మునిసిపల్ అధికారులు తమ విధులను సక్రమంగా నిర్వర్తించడం ద్వారా ప్రజల అభిమానాన్ని పొందాలని ఎమ్మెల్యే నారాయణరెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే నారాయణరెడ్డి వెంట తెలుగుదేశం నాయకులు మీగడ ఓబుల్ రెడ్డి, ముల్లా కుద్దూస్, తానికొండ వెంకట్రావు, వరి కుంట్ల అనిల్ కుమార్, షేక్ రసూల్, ఎస్. యాసిన్, పోపూరి నరేష్, వీరిశెట్టి సురేష్, షబ్బీర్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి జి ఎఫ్ ఎల్ ఎన్ పోటీలకు ఎంపికైన విద్యార్థులకు అభినందనలు





**కొమరోలు పెన్ పవర్ మార్చి 31**

కొమరోలు మండల స్థాయిలో మంగళవారం నిర్వహించిన జి ఎఫ్ ఎల్ ఎన్ పోటీలలో విజేతలుగా నిలిచి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను మండల అధికారులు అభినందించారు. జిఎఫ్ఎల్ పోటీలను పాఠశాల స్థాయి, క్లస్టర్ స్థాయిలలో ఇటీవల నిర్వహించి విజేతలుగా నిలిచిన విద్యార్థులను మండల స్థాయి పోటీలకు ఎంపిక చేశారు. కాగా మంగళవారం కొమరోలు లోని ప్రభుత్వ హైస్కూల్లో మండల స్థాయి జి ఎఫ్ ఎల్ ఎన్ పోటీలు నిర్వహించారు ఆ పోటీలలో విద్యార్థుల సామర్థ్యాలను కొలమానంగా చేసుకుని ప్రశ్నపత్రాలను రూపొందించి పోటీలు నిర్వహించారు. ఆ పోటీలలో ఒకటవ తరగతి నుంచి అయ్యవారిపల్లె మండల ప్రాథమిక పాఠశాల విద్యార్థిని పి వర్షిని, రెండవ తరగతి నుంచి నరసింహుని పల్లె మండల ప్రాథమిక పాఠశాల విద్యార్థిని జీ నమస్వి, మూడో తరగతి నుంచి అయ్యవారిపల్లె మండల ప్రాథమిక పాఠశాల విద్యార్థి ఈ రంగ వైష్ణవి, నాలుగవ తరగతి నుండి చింతల పల్లె మండల ప్రాథమిక పాఠశాల విద్యార్థి వై సామ్సన్ రాజు ,ఐదవ తరగతి నుంచి బ్రాహ్మణపల్లె మండల ప్రాథమిక పాఠశాల విద్యార్థి కే యషిత ,మండల స్థాయి పోటీలలో విజేతలుగా నిలిచారు వారందరినీ జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేసినట్లుగా మండల అధికారులు ప్రకటించారు. ఆ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న మండల స్థాయి అధికారులతోపాటు, క్లస్టర్ చైర్మన్ విజేతలను అభినందించారు. ఆ కార్యక్రమంలో సిఆర్పీలు, ఎమ్మార్సీ సిబ్బంది ,పలు పాఠశాల ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మాజీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డిని, వైవి సుబ్బారెడ్డిని కలిసిన పిడతల ప్రవీణ్ కుమార్ రెడ్డి

**గిద్దలూరు పెన్ పవర్ మార్చి 31**

గిద్దలూరు వైసిపి నాయకులు ఏపీ వైసీపీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ పిడతల ప్రవీణ్ కుమార్ రెడ్డి మంగళవారం మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని, రాజ్యసభ ఎంపీ వైవి సుబ్బారెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు. తాడేపల్లి వైసీపీ కార్యాలయంలో కలిసి గిద్దలూరు తాజా రాజకీయ పరిస్థితులపై వివరించారు.పార్టీని బలోపేతం చేస్తూ కార్యకర్తలకు అండగా ఉంటూ ముందుకు వెళ్లాలని మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి, వైవి సుబ్బారెడ్డి గారు పిడతల ప్రవీణ్ కుమార్ రెడ్డి కి సూచించారు.



# గిద్దలూరు రూరల్ సర్కిల్ కార్యాలయంను తనిఖీ చేసిన మార్కాపురం జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు

### పోలీస్ స్టేషన్లోని నిర్వహించే పలు రికార్డులు పరిశీలన నమోదైన కేసులపై ఆరా

### వృత్తి నైపుణ్యత, సాంకేతికత జోడించి ఇంకా మెరుగైన పోలీసింగ్ చేయాలన్న జిల్లా ఎస్పీ

### ట్రాఫిక్ నివారణ,రోడ్డు ప్రమాదాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలి

### చట్ట వ్యతిరేక,అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా పెట్టి నివారించాలి -క్రికెట్ బెట్టింగ్ లపై ప్రత్యేకంగా నిఘా






**గిద్దలూరు పెన్ పవర్ మార్చి 31**

గిద్దలూరు రూరల్ సర్కిల్ కార్యాలయం, గిద్దలూరు, పోలీస్ స్టేషన్ లను, మంగళవారం జిల్లా ఎస్పీ తనిఖీ చేశారు. పోలీసు స్టేషన్ నిర్వహణ, పరిసర ప్రాంతాలు, సిబ్బంది పనితీరు, విధులు, ముఖ్యమైన కేసుల దర్యాప్తు, స్టేషన్‌లో నిర్వహిస్తున్న కేసు డైరీ, విలేజ్ రోస్టర్, వివిధ క్రైమ్ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. స్టేషన్ పరిధిలో నేర , శాంతి భద్రతల పరిస్థితి గురించి, ఎక్కువగా జరిగే నేరాలపై అధికారులను ఆరా తీశారు. రోడ్డు ప్రమాదాల నివారణ,దొంగతనాల కట్టడి, మహిళలు, చిన్న పిల్లలపై జరిగే నేరాలు, అసాంఘిక కార్యకలాపాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు, ట్రాఫిక్ ను క్రమబద్ధీకరించాలని, పాత నేరస్థులపై ప్రత్యేక నిఘా ఉంచాలని సూచించారు. పాత పెండింగ్ కేసులు పురోగతి, దర్యాప్తు ఏ విధంగా జరుగుతున్నది మొదలగు అంశాలను గూర్చి ఆరా తీసి సదరు కేసుల ఛేదింపునకు దోహదపడే దర్యాప్తు విధానాలపై పోలీసులకు ఎస్పీ పలు సూచనలు చేసారు. స్టేషన్లో నిర్వహించే రికార్డ్స్ పెండింగ్ లేకుండా సక్రమంగా నిర్వహించాలని, వివిధ కేసుల్లో సీజ్ చేసిన వాహనాలు , ప్రాపర్టీని కోర్టు అనుమతితో డిస్పోసల్ చెయ్యాలని ఆదేశించారు. దొంగతనాలు, ఇతర నేరాలు జరగకుండా పగలు, రాత్రి ముమ్మరంగా గస్తీ నిర్వహించాలని ఆదేశించారు. రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రాంతాలను (బ్లాక్ స్పాట్స్) గుర్తించి రోడ్డు ప్రమాదాలు జరగకుండా తగిన చర్యలు చేపట్టాలన్నారు. ప్రతిరోజు వాహనాలు తనిఖీ చేయాలని, ప్రైవేటు బస్సుల్లో సేఫ్టీ మెజర్మెంట్ క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. క్రికెట్ బెట్టింగ్లపై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. కొత్త చట్టాల ప్రకారం ఎప్పటికప్పుడు వెబ్ అప్లికేషన్స్ అప్‌డేట్ లో ఉంచుకోవాలని సూచించారు. అసాంఘిక కార్యకలాపాలైన మట్కా, గ్యాంబ్లింగ్ తదితర నేరాలు జరగకుండా గట్టిగా చర్యలు తీసుకోవాలని, సైబర్ నేరగాళ్ల ఉచ్చులో ప్రజలు పడకుండా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని ఎస్పీ ఆదేశించారు. పోలీస్ స్టేషన్ లో ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని క్రైమ్ రేటు ను మరింత తగ్గించేందుకు కృషి చేయాలన్నారు. జిల్లా ఎస్పీ వెంట మార్కాపురం డిఎస్పీ నాగరాజు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు, గిద్దలూరు అర్బన్ సిఐ సురేష్, రూరల్ సీఐ రామకోటయ్య, కంభం సిఐ మల్లికార్జున రావు, కొమ్మరోలు ఎస్సై నాగరాజు సిబ్బంది ఉన్నారు.

## కొమరోలు పోలీస్ స్టేషన్ ను సందర్శించిన ఉమ్మడి ప్రకాశం జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు






**కొమరోలు పెన్ పవర్ మార్చి 31**

ఉమ్మడి ప్రకాశం జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు మంగళవారం కొమరోలు పోలీస్ స్టేషన్ ను సందర్శించి రికార్డులు తనిఖీ చేశారు. మంగళవారం సాయంత్రం జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు కొమరోలు పోలీస్ స్టేషన్ను సందర్శించగా కొమరోలు ఎస్సై నాగరాజు ఆధ్వర్యంలో పోలీసులు ఎస్పీ హర్షవర్ధన్ రాజుకు పోలీసు సాంప్రదాయం ప్రకారం స్వాగతం పలికారు . అనంతరం ఆయన పోలీస్ స్టేషన్ లోపల రైటర్ గది, రికార్డుల గది, లాకప్ లను పరిశీలించారు .పోలీసు క్వార్టర్స్ ను, పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాన్ని ఎస్పీ పరిశీలించారు. అనంతరం పోలీస్ స్టేషన్లో రికార్డులు తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆ సందర్భంగా కొమరోలు ఎస్సై నాగరాజుకు గిద్దలూరు సీఐ రామకోటయ్యకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు .ఆ కార్యక్రమంలో మార్కాపురం డిఎస్పి నాగరాజు, గిద్దలూరు అర్బన్ సిఐ సురేష్ ,రూరల్ సీఐ రామకోటయ్య కొమరోలు ఎస్సై నాగరాజు గిద్దలూరు స్పెషల్ బ్రాంచ్ కానిస్టేబుల్ సురేష్ తోపాటు పలువురు పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు. కొమరోలు పోలీస్ స్టేషన్లో సిబ్బంది కొరతగా ఉందని పాత్రికేయులు ఎస్పీ దృష్టికి తీసుకెళ్లగా, త్వరలో రిక్రూట్మెంట్ జరగనున్నదని అనంతరం ఖాళీలను భర్తీ చేస్తామని ఎస్పీ తెలిపారు.

## మాజీ సీఎం జగన్‌ను కలిసిన ముత్యాల నారాయణరెడ్డి



**సి ఎస్ పురం, పెన్ పవర్ మార్చి 31**

తాడేపల్లిలోని వైఎస్ఆర్సీపీ క్యాంప్ కార్యాలయంలో మంగళవారం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని జిల్లా వైఎస్ఆర్సీపీ ప్రధాన కార్యదర్శి ముత్యాల నారాయణరెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైయస్ జగన్ ఆత్మీయంగా పలకరించారని, స్థానిక రాజకీయ పరిణామాలు, పార్టీ బలోపేతానికి చేపట్టాల్సిన చర్యలు, స్థాయిలో పార్టీ కార్యకర్తలను మరింత చైతన్యపరిచే మార్గాలపై చర్చించినట్లు తెలిపారు ప్రజలతో మమేకమై, సమస్యలను దగ్గరగా తెలుసుకుంటూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి సూచించినట్లు తెలిపారు.

## ప్రమాద బాధితులకు అండగా ఎమ్మెల్యే ముత్తుముల బాధిత కుటుంబాలకు రూ. 10 లక్షల భీమా చెక్కుల పంపిణీ

**గిద్దలూరు పెన్ పవర్ మార్చి 31**



ఆపదలో ఉన్న కుటుంబాలకు అండగా నిలవడమే ధ్యేయంగా గిద్దలూరు శాసనసభ్యులు శ్రీ ముత్తుముల అశోక్ రెడ్డి మానవత్వాన్ని చాటుకున్నారు. ఇటీవల ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో మరణించిన ఇద్దరు టీడీపీ కార్యకర్తల కుటుంబాలకు తెలుగుదేశం పార్టీ ప్రమాద భీమా కింద మంజూరైన రూ.10 లక్షల విలువైన చెక్కులను ఆయన మంగళవారం పంపిణీ చేశారు. గిద్దలూరు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో రోడ్డు ప్రమాదంలో మరణించిన కంభం పట్టణానికి చెందిన అప్పరబోయిన శ్రీనివాసులు మరణించగా వారి సతీమణి రంగలక్ష్మమ్మకు రూ. 5 లక్షలు, బేస్తవారిపేట పట్టణానికి చెందిన మట్టెమల్ల చిన్న రంగయ్య మరణించగా ఆయన సతీమణి ఎస్తేరమ్మకు రూ. 5 లక్షల భీమా చెక్కులను ఎమ్మెల్యే స్వయంగా అందజేశారు. ఇద్దరి కార్యకర్తల కుటుంబాలకు మొత్తం రూ. 10,00000/- లు అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. "కుటుంబ పెద్దను కోల్పోవడం ఎంతో బాధాకరం, అలాంటి క్లిష్ట సమయంలో తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ కార్యకర్తలకు వెన్నంటి ఉంటుందన్నారు. టీడీపీ సభ్యత్వం తీసుకొని ప్రమాదవ శాత్తు మరణించిన టీడీపీ కార్యకర్తల కుటుంబాలకు టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు , యువ నాయకులు నారా లోకేష్ కల్పించిన ఈ భీమా సౌకర్యం ఆర్థికంగా కొంత వెసులుబాటునిస్తుందన్నారు. బాధిత కుటుంబాలు ఏ అవసరం వచ్చినా నేరుగా తనను సంప్రదించాలని, బాధిత కుటుంబాలకు తాను ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని" ఆయన వారికి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో కంభం మండల పార్టీ అధ్యక్షులు తోట వెంకట శ్రీనివాసరావు, హాస్పిటల్ మాజీ చైర్మన్ శ్రీనివాసులు, ఇల్లా సోమయ్య, భూపాల్, రవి, బెస్తవారిపేట పట్టణ అధ్యక్షులు దూదేకుల సైదులు, మట్టా రమేష్, బోయిళ్ళ రోషన్ బాబు, సందు రమేష్, పాల్గొన్నారు.

# కార్యకర్తలే పార్టీకి వెన్నెముక...

### కన్వీనర్ పోట్ల గోవింద్..



**పుల్లల చెరువు పెన్ పవర్ మార్చి 31**

పుల్లలచెరువు మండలంలో ప్రమాదవశాత్తూ మృతి చెందిన ఇద్దరు టీడీపీ కార్యకర్తల కుటుంబాలకు ప్రమాద బీమా పథకం కింద ఆర్థిక సహాయం అందజేశారు. పుల్లల చెరువు మండల టీడీపీ కన్వీనర్ పోట్ల గోవింద్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం బాధిత కుటుంబాలకు నూతన ధైర్యాన్ని నింపింది.పుల్లలచెరువు మండలం నాయుడుపాలెం గ్రామానికి చెందిన దండెబోయిన కోటేశ్వరరావు ఈ ఏడాది మార్చి 1న విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందగా, రాచకొండ పంచాయతీ పరిధిలోని ఆర్ ఉమ్మడి వరం గ్రామానికి చెందిన జెట్టిబోయిన వెంకయ్య 2025 ఆగస్టు 20న వినుకొండ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయారు.ఇద్దరూ తెలుగుదేశం పార్టీకి కట్టుబడి పనిచేసిన నిబద్ధత గల కార్యకర్తలని నాయకులు గుర్తుచేశారు.ఈ విషాద ఘటనల నేపథ్యంలో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు ప్రత్యేక చొరవ తీసుకొని, పార్టీ ప్రమాద బీమా పథకం కింద ఒక్కో కుటుంబానికి 5 లక్షల రూపాయల చొప్పున ఆర్థిక సహాయం మంజూరు చేయించారు. ఆయన సూచనల మేరకు మండల నాయకులు బాధిత కుటుంబాల ఇళ్లకు వెళ్లి చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా పోట్ల గోవింద్ మాట్లాడుతూ కార్యకర్తలే పార్టీకి వెన్నెముక. వారి సంక్షేమం కోసం తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుంది. కష్టసమయంలో కుటుంబాలకు తోడుగా నిలవడం మా బాధ్యత అని తెలిపారు. కార్యకర్తల పట్ల పార్టీకి ఉన్న ఆప్యాయత, నిబద్ధతకు ఇది నిదర్శనమని అన్నారు.పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కార్యకర్తల సంక్షేమానికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నారని, యువనేత నారా లోకేష్ మార్గదర్శకత్వంలో పార్టీ మరింత బలోపేతం అవుతోందని ఆయన తెలిపారు. భవిష్యత్తులో కూడా కార్యకర్తల భద్రత, సంక్షేమంపై మరింత దృష్టి పెట్టనున్నట్లు చెప్పారు.చెక్కులు అందుకున్న కుటుంబ సభ్యులు భావోద్వేగానికి లోనై, తమ కష్టసమయంలో అండగా నిలిచిన పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యంగా నారా చంద్రబాబు నాయుడు, నారా లోకేష్, గూడూరి ఎరిక్షన్ బాబు పట్ల ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.ఈ సహాయం మాకు పెద్ద ఊరట ఇచ్చింది. పార్టీ మాకు అండగా ఉందనే నమ్మకం కలిగింది అని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర రైతు కార్యదర్శి కాకర్ల కోటయ్య, మండల మాజీ అధ్యక్షుడు పల్లపాటి బాదరయ్య, నాయకులు పాతకోటి రామిరెడ్డి, శనగా వెంకటేశ్వర రెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు కేశనపల్లి బక్కయ్య పాల్గొన్నారు.

## మార్కాపురం జిల్లా నూతన కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం



**గిద్దలూరు పెన్ పవర్ మార్చి31**

గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు వై పి రంగయ్య ఆధ్వర్యంలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన జిల్లా కలెక్టర్ యస్. విజయ సునీత ను ఆమె కార్యాలయం లో మర్యాదపూర్వకంగా కలిశారు .అనంతరం వై పి రంగయ్య మాట్లాడుతూ నూతనంగా ఎర్పడిన మార్కాపురం జిల్లా కు మొట్టమొదటి కలెక్టర్ గా రావటం మాకెంతో సంతోషంగా ఉందన్నారు. గతంలో కలెక్టర్ ఆఫీస్ కు వెళ్లాలంటే 150 కిలోమీటర్లు ప్రయాణం చేయవలసి వచ్చేదని ఇప్పుడు మాకు ఎంతో చేరువగా మార్కాపురం లో కలెక్టరేట్ ఉండటం ఉద్యోగులలో ఒక మానసిక ఉత్తేజం నెలకొందని.తమరి అధ్యక్షతన జిల్లాలో మెరుగైన సేవలు అందిస్తామని అయన తెలిపారు. ఈ కార్యక్రమం లో జిల్లా ట్రెజరర్ జానయ్య, ఉపాధ్యక్షులు అరిగెల. వెంకటరామయ్య, గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీరామ. అజయ్ కుమార్, కార్యవర్గ సభ్యులు నాగేంద్ర, వి రామకోటేశ్వరరావు, మహబూబ్ బాషా, మల్లికార్జున రావు తదితరులు పాల్గొన్నారు.

# కేజీబి విద్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ

### హాస్టల్ గదులు, భోజనాలు పరిశీలన

### ప్రిన్సిపల్‌కు పలు సూచనలు, సలహాలు చేసిన ఎమ్మెల్యే





**వలేటివారిపాలెం,పెన్ పవర్ మార్చి 31**

మండల పరిధిలోని కస్తూర్బా గాంధీ విద్యాలయాన్ని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మంగళవారం మధ్యాహ్నం ఆకస్మికంగా తనిఖీ చేశారు. తరగతి గదులు, హాస్టల్ రూములు, మరుగుదొడ్లు, వంటగది, పరిసరాలను పరిశీలించారు. హాస్టల్ లో వసతులు మెనూ గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అపరిశుభ్ర వాతావరణంలో పిల్లలకు అసౌకర్యంగా లేకుండా చూడాలని ఎప్పటికప్పుడు పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా చూడాలని ప్రిన్సిపల్ కి సూచించారు . మధ్యాహ్న భోజనాన్ని కూడా ఆయన పరిశీలించి, మెనూ తప్పక పాటించాలని సూచించారు. విద్యార్థినిలు ఇబ్బంది పడకుండా వరండాలో ఫ్లోరింగ్ ఎత్తు పెంచాలన్నారు. ఆయన వెంట మండల టిడిపి అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, కూనిపాలెం సర్పంచ్ నవులూరి రాజారమేష్, సోమినేని మాల్యాద్రి, పరిటాల శివ తదితరులు ఉన్నారు.

## బీజేపీ మన ఊరు బిజెపి జెండా ఏర్పాటుచేయాలి



**గిద్దలూరు పెన్ పవర్ మార్చి 31**

జాతీయ రాష్ట్ర జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షుల ఆదేశాల మేరకు పార్టీ ఆవిర్భావ దినము ఏప్రిల్ 6 న ప్రతి మండల కేంద్రములో పార్టీ జెండాల ఏర్పాటు చేయాలని గిద్దలూరు పట్టణ అధ్యక్షులు అపి శెట్టి ఉదయ్ శంకర్ ఆధ్వర్యంలో గిద్దలూరు పట్టణము లో నాలుగు ప్రదేశాల లో ఏర్పాటు కు అనుమతి యువ్వాల ని కమీషనర్ రమణ బాబుకు పార్టీ నాయకుల తో కలసి వినతి పత్రము సమరించారు . ఈ కార్యక్రమం లో జిల్లా జనరల్ సెక్రటరీ డాక్టర్ జె వి నారాయణ, మాజీ జిల్లా ఉపాధ్యక్షులు భవనాశి వెంకట రామాంజనేయులు, సీనియర్ నాయకులు పిడతల రమేష్ రెడ్డి,బాదుల్ల, కొప్పుల నరసింహులు, మట్టేమల్ల పుల్లయ్య, కె చెంద్ర మోహన్, బీజేవైఎం సంతోష్ వాపురం రవి కుమార్, జనార్దన్, వీర చక్రం, సుబ్రహ్మణ్యం, కొప్పరపు వెంకటేశ్వర్లు,మునగ నూరి రామకృష్ణ పాల్గొనడం జరిగింది.

## సర్వ మంగళ సమేత రామలింగేశ్వర స్వామి ఆలయంలో కుంకుమార్చన



**గిద్దలూరు పెన్ పవర్ మార్చి 31**

గిద్దలూరు మండల కోతపల్లిలో సర్వమంగళ రామలింగేశ్వరస్వామి ఆలయంలో శ్రీచక్రానికి వేద పండితుల ఆధ్వర్యంలో ప్రతి మంగళ వారం కుంకుమార్చనను ముత్తైదువలచే ఘనంగా నిర్వహిస్తారు. ఈకార్యక్రమం అత్యంత వైభవంగా సాగుతోంది. లలితా సహస్రాపారాయణ కూడా నిర్వహించారు. అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమ నిర్వహించారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాప్రమాణాలు మెరుగయ్యాయి






**సి ఎస్ పురం, పెన్ పవర్ మార్చి 31**

గ్యారంటీడ్ ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమం అమలు ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాప్రమాణాలు మెరుగయ్యాయని మండల విద్యాశాఖాధికారులు జె ప్రసాదరావు, రాజాల కొండారెడ్డి అన్నారు మంగళవారం మండల స్థాయి ఎఫ్ఎల్ఎన్ పోటీ పరీక్షలు విద్యార్థులకు నిర్వహించారు తెలుగు, గణితం , ఆంగ్లం సబ్జెక్టులలో 75 రోజులు పాటు ప్రభుత్వ పాఠశాలల్లో అమలు చేసిన జిఎఫ్ఎల్ఎన్ కార్యక్రమంలో వల్ల మంచి ఫలితాలు వచ్చాయన్నారు తరగతుల వారిగా అన్ని సబ్జెక్టులలో విద్యార్థులు అభ్యాసన సామర్థ్యాలు మెరుగయ్యాయన్నారు మండలంలో చదువులో వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఇవ్వడం వల్ల మంచి ఫలితాలు వచ్చిందని ప్రభుత్వ పాఠశాలలో జిఎఫ్ఎల్ అమలు వల్ల విద్యార్థుల నమోదు పెరుగుతుందన్నారు మండల స్థాయిలో ప్రథమ స్థానంలో సాధించిన నాగులవరం ప్రాథమిక పాఠశాలకు చెందిన డి ధ్వనిక, ఆసంవారిపల్లి పాఠశాలకు చెందిన చరణ్ తేజ, కె యన్ పల్లి పాఠశాలకు చెందిన గోవిందరెడ్డి, సిఎస్పురం మెయిన్ పాఠశాలకు చెందిన వర్షిని, శివ గణేష్ ఐదుగురు విద్యార్థులు జిల్లాస్థాయిలో ఎంపికయ్యారని బుధవారం మార్కాపురంలో జరిగే జిల్లా స్థాయి పోటీలలో పాల్గొంటారని అన్నారు ఈ కార్యక్రమంలో క్లస్టర్ ప్రధానోపాధ్యాయులు, సి ఎం ఆర్ పి లు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మండల స్థాయి విద్యార్థులకు జి ఎఫ్ ఎల్ ఎన్ పోటీలు

**పొన్నలూరు పెన్ మార్చి 31**

స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం ప్రకాశం జిల్లా నోడల్ ఆఫీసర్, అడిషనల్ డైరెక్టర్ ఆదేశాల మేరకు మండలంలోని మూడు క్లస్టర్లకు చెందిన 15 మంది విద్యార్థులు జి ఎఫ్ ఎల్ ఎన్ పోటీలకు హాజరయ్యారు. వీరి నుండి ఐదు మంది విద్యార్థులను ఎంపిక చేసి తదుపరి 4-4 2026 న జిల్లా స్థాయిలో జరిగే పోటీలకు పంపుతున్నట్లు విద్యాశాఖ అధికారులు తెలిపారు. పోటీలో గెలుపొందిన విద్యార్థులకు ప్రశంసా పత్రమును మోమెంటో అందజేశారు అనంతరం ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు రవిచంద్రబాబు, సుబ్బరామయ్య ప్రధానోపాధ్యాయులు వై వెంకటేశ్వరరావు, నాగ శైలజ, దాత కొండపి విశ్వేశ్వరరావు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# చీపురుపల్లి పట్టణం లో సామాజిక భవనం (యస్. సి) ప్రారంభోత్సవం

**చీపురుపల్లి పెన్ పవర్ మార్చి 31.** ఈరోజు చీపురుపల్లి పట్టణం పోలీస్ స్టేషన్ ఎదురుగా జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జిశ్రీనివాసరావు గారు, జడ్పీటీసీ వలిరెడ్డి శిరీష గారి నిధులతో (సుమారు 15 లక్షలు )తో సామజిక భవనం (యస్. సి) నిర్మించడం జరిగింది, ఆ భవనాన్ని చీపురుపల్లి ఎంపీపీ ఇప్పిలి వెంకటనరసమ్మ,జడ్పీటీసీ వలిరెడ్డి శిరీష,వైస్ ఎంపీపీ పతివాడ లక్ష్మి, సర్పంచ్ మంగళగిరి సుధారాణితో కలిసి ప్రారంభించారు,ఈ కార్యక్రమం లో ముఖ్య అతిధులుగా జిల్లా వైస్సార్ పార్టీ జనరల్ సెక్రటరీ ఇప్పిలి అనంతం,జిల్లా పబ్లిసిటీ వింగ్ అధ్యక్షులు వలిరెడ్డి శ్రీనివాసనాయుడు,మండల వైస్సార్ పార్టీ అధ్యక్షులు మీసాల వరహాలనాయుడు,నియోజకవర్గం వైస్సార్ పార్టీ యూత్ అధ్యక్షులు బెల్లాన వంశీ పాల్గొన్నారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలు నుంచి ఈ సామజిక భవనం అసంపూర్తిగా ఉండిపోయింది అని దీన్ని యస్. సి.పెద్దలు స్థానిక జడ్పీటీసీ, ఎంపీపీ ఆధ్వర్యంలో జిల్లాపరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు గారి దృష్టికి తీసుకొని వెళ్లి జడ్పీ గ్రాంట్ సుమారు 15 లక్షలతో సామజికభావనం నిర్మాణం పూర్తి చేసి ఈ రోజు ప్రారంభించడం జరిగింది అని, అలాగే స్థానిక ఎంపీపీ ఈ భవనానికి బోర్, మోటారు కూడా మంజూరు చేసారు అని అన్నారు, చీపుమండలంలో వున్న పేద బడుగు బలహీన వర్గాలవారికి ఇది శుభాకార్యలకు, మీటింగ్స్ కు ఎంతగానో ఉపయోగపడుతుంది అని పలురు వక్తులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమం ఎంపీటీసీ కోరుకొండ దాలయ్య, వార్డు మెంబర్ కుప్పా రాంబాయి, సూరు దుర్గారావు, కర్రోతు రమణ, రౌతు పైడిరాజు, మిరియాల కనకరత్నం, బోసు, పాండ్రానికి వాసు, గవిడి సురేష్, ప్రభాత్ కుమార్, చంద్రశేఖర్



గుప్తా, దళిత నాయకులు గంటాన అప్పారావు, అద్దూరి కృష్ణ, సిమ్మల అప్పన్న, భవిరి రవిశంకర్ మిరియాల కృష్ణారావు, పలువురు దళిత నాయకులు స్థానిక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఏప్రిల్ నెలకు జిల్లాలో 49.42 లక్షల పని దినాలు



**-డ్వామా పిడి శారద దేవి**

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్, విజయనగరం. మార్చి 31**: రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఏప్రిల్ నెలలో జిల్లాలో 49.42 లక్షల పని దినాలను సృష్టించేందుకు లక్ష్యంగా నిర్ణయించడం జరిగిందని జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ ఎస్ శారదా దేవి తెలిపారు.

ప్రతి మండలానికి సుమారు 2 లక్షల పని దినాలు కేటాయించబడినట్లు పేర్కొంటూ, ఆయా పంచాయతీలలో డిమాండ్‌కు అనుగుణంగా పనుల షెల్ఫ్‌ను సిద్ధం చేసుకోవాలని సూచించారు.

ఏప్రిల్ 1 నుండి జిల్లాలోని అన్ని పంచాయతీలలో పని అడిగిన ప్రతి వేతనదారునికి పూర్తి స్థాయిలో ఉపాధి కల్పించేందుకు ఉపాధి సిబ్బంది మరియు కార్యక్రమ అధికారులు తగిన ప్రణాళికలు రూపొందించాల్సిందిగా ఆదేశించడం జరిగిందని తెలిపారు.

పని దినాల లక్ష్యాలను సాధించేందుకు కమ్యూనిటీ వర్క్స్‌కు ప్రాధాన్యత ఇవ్వాలని, అన్ని పనులకు ఎన్.ఎం.ఎం.ఎస్ ద్వారా హాజరు నమోదు చేయాలని, మేట్‌ల రిజిస్ట్రేషన్‌ను పూర్తిగా మ్యాపింగ్ చేయాలని సూచించారు.

ప్రస్తుత ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని కార్మికులు ఉదయం 5.30 గంటలకు హాజరై 10.00 గంటలకు పనులు ముగించాలి, అలాగే సాయంత్రం 4.00 నుండి 6.30 గంటల వరకు వాతావరణం అనుకూలంగా ఉన్నపుడు పనులు కొనసాగించాలని తెలిపారు.

పని ప్రదేశాలలో అవసరమైన పనిముట్లు తప్పనిసరిగా అందుబాటులో ఉంచాలని, 10 మందికి కనీసం 3 గునపాలు, 3 పారలు, 4 మట్టి తట్టలు ఉండేలా చూడాలని చెప్పారు. త్రాగునీరు మట్టి కుండలలో ఉంచడం ద్వారా ప్లాస్టిక్ రహిత వాతావరణాన్ని పాటించాలని సూచించారు.

అదేవిధంగా వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది సహకారంతో ఓఆర్ఎస్, అయోడిన్, కాటన్ బ్యాండేజ్ వంటి మెడికల్ కిట్‌ను పని ప్రదేశంలో ఉంచాలని, సహజ నీడ ఏర్పాటుకు చలువ పందిరులు ఏర్పాటు చేయాలని ఫీల్డ్ అసిస్టెంట్లు, మేట్‌లకు సూచించారు.

పని నిర్వహణలో సమయపాలన, పారదర్శకత పాటిస్తూ అందరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని జిల్లా నీటి యాజమాన్య సంస్థ పథక సంచాలకులు శారదా దేవి కోరారు.

# 45 రెగ్యులర్ అంగన్వాడి ఆయాలు, 2 పీఎం జన్మన్ అంగన్వాడి ఆయాల నియామకం కొరకు నోటిఫికేషన్.

**✸ చింతపల్లి సిడిపిఓ సిహెచ్ శ్రీదేవి.**

**చింతపల్లి పెన్ పవర్ మార్చి 31.** ఐసిడిఎస్ ప్రాజెక్ట్ చింతపల్లి కార్యాలయ పరిధిలోని మినీ నుండి మెయిన్ అయిన అంగన్వాడీ కార్యకర్తల స్థానంలో అంగన్వాడీ ఆయాలనియామాకురం కొరకు నోటిఫికేషన్ ఇవ్వడం జరిగిందని సిడిపిఓ సిహెచ్ శ్రీదేవి తెలిపారు. మంగళవారం ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడుతూ పిఎం జన్మన్ అంగన్వాడి ఆయాల కొరకు 2 ఖాళీలు, రెగ్యులర్ ఆయాల కొరకు 45 ఖాళీల భర్తీ చేయుటకు నోటిఫికేషన్ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఖాళీల వివరాలను అందించారు. పీఎం జన్మన్ అంగన్వాడి ఆయాలు చింతపల్లి పంచాయతీ చాడిపేట, రాళ్ల గడ్డ పంచాయతీ రాళ్లగడ్డ కొత్తూరులో మొత్తం రెండు కేంద్రాలకు నోటిఫికేషన్ ఇవ్వడం జరిగిందన్నారు. అలాగే బలపం జోహార్, బాసింగి కొత్తూరు, భీముని షట్రు, బెన్నవరం కొత్తవలస, బొడ్డపొట్టు, బోనకాలమామిడి, బయలు కించంగి రోడ్డు వీధి, చిలకల మామిడి, చిన్నయ్యపాలెం, చిన్న కొత్తపాలెం, దోమల గొంది, గాది గొయ్యి, గానుగులు, గుత్తుంపాకలు, గుంచు వీధి, జంగం పాడు, కరకపల్లి, కిమిలిసింగి, కొత్త బంధ, కోట్ల గారు, కుడుపు సింగి, లబ్బంగి కొత్త వీధి, లంబసింగి జంక్షన్, లమడంపల్లి, మాడెంబంద, మామిడి మనుగరువు, పాలమామిడి, పారికలు, పెద్ద అంతర్ల, రాకోట, రాళ్ల గడ్డ, రింగుడు మెట్ట, రోలంగి, రౌతు పాయలు, సమగిరి ఎర్రవరం, సత్యవరం, శీకాయి బంధ, తెప్పల మామిడి, తెరపల్లి, తోటరాజు బంధ, తూరు బొంగులు, తుర్తుంపాడు, ఉసిరి పుట్టు, వంతమామిడి, కొలపరి గ్రామాలలో రెగ్యులర్ అంగన్వాడి ఆయాల కొరకు నోటిఫికేషన్ ఇవ్వడం జరిగిందన్నారు. పోస్టుల భర్తీల ప్రక్రియలు



భాగంగా అదే ఊరి కి చెందిన కోడలై ఉండాలని పదవ తరగతి ఉత్తీర్ణత అయిన వారు దరఖాస్తు అర్హులు అన్నారు. పదవ తరగతి పాసైన అభ్యర్థులు లేని పక్షంలో పదవ తరగతి కంటే ఎక్కువ తరగతి పాసైన అభ్యర్థుల యొక్క దరఖాస్తులను పరిశీలించడం జరుగుతుందన్నారు. సంబంధిత గ్రామాల నుండి అర్హులైన అభ్యర్థుల కొరకు దండోరా వేయించడం జరుగుతుందన్నారు. 01.04.26 నుండి 15.04.26 వరకు అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులను స్థానిక ఐసిడిఎస్ ప్రాజెక్ట్ కార్యాలయం చింతపల్లి నందు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. ఈ సదవకాశాన్ని ఆయా గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

# కుమ్మరపెల్లిలో ఘనంగా ఇటుకల పండగ



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, మార్చి 31:** జీకే వీధి మండలం సంకాడ పంచాయతీ పరిధిలోని కుమ్మరపెల్లి గ్రామంలో ఇటుకల పండగను గ్రామస్తులు సంప్రదాయబద్ధంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామం పండుగ వాతావరణంతో కళకళలాడింది. గ్రామస్తుల ఆహ్వానం మేరకు పలువురు నాయకులు, ప్రముఖులు



హాజరై వేడుకల్లో పాల్గొన్నారు.జనసేన పార్టీ నాయకుడు ఊలం ఈశ్వర్ రావు కార్యక్రమానికి విచ్చేసి గ్రామస్తులతో కలిసి పండగను ఆనందంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా గ్రామ ఐక్యత, సంప్రదాయాల పరిరక్షణపై ఆయన అభినందనలు తెలిపారు.కార్యక్రమంలో గ్రామ పెద్దలు వంతల గురు, వంతల బుజ్జిబాబు, కొర్ర చిన్నయ్య, కొర్ర పరమేశ్వరరావు, వంతల రామారావు, పాంగి చిరంజీవి, వంతల బాలకృష్ణ, వంతల బాలయ్య, కొర్ర సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దగోగులపల్లెలో మేలు జాతి లేగ దూడల అందాల పోటీలు

ప్రారంభించిన చెరుకుపల్లి వెంకటరెడ్డి





**సి ఎస్ పురం, పెన్ పవర్ మార్చి 32**

మండలంలోని పెద్దగోగులపల్లె గ్రామంలో పశు గణాభివృద్ధి సంస్థ మరియు పశు సంవర్ధక శాఖ సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం మేలు జాతి లేగ దూడల అందాల పోటీలు, ప్రదర్శన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. సింగిల్ విండో అధ్యక్షులు చెరుకుపల్లి వెంకటరెడ్డి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హనుమంతునిపాడు అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ పి.విర్.నరేంద్ర రెడ్డి పాల్గొని, లేగ దూడల సంరక్షణపై విస్తృతంగా అవగాహన కల్పించారు. నరేంద్ర రెడ్డి మాట్లాడుతూ నేటి లేగ దూడల సరైన సంరక్షణే రేపటి మేలు పాడి గేదల లక్షణాలను నిర్ణయిస్తుందని అన్నారు దూడ పుట్టిన 30 నిమిషాల్లోపు తల్లి పాలు తాపించడం, తరువాత బొడ్డు తీగను కత్తిరించి అయోడిన్ రాయడం, ధనుర్వాతం నివారణకు టైట్వాక్ ఇంజెక్షన్ తప్పనిసరని తెలిపారు. అలాగే సెక్స్ సార్టెడ్ సెమెన్ డోస్ ను కేవలం రూ.150కే అందిస్తున్నామని, దీని వినియోగం ద్వారా పెయ్యి దూడలు పుట్టే అవకాశాలు అధికమని వివరించారు. ఈ సందర్భంగా సింగిల్ విండో అధ్యక్షులు చెరుకుపల్లి వెంకటరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల అభివృద్ధికి అమలు చేస్తున్న పథకాలు పశుసంవర్ధక రంగాన్ని బలోపేతం చేస్తాయని అన్నారు ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు అనంతరం మేలు జాతి లేగ దూడలకు అందాల పోటీలు నిర్వహించగా, విజేతలకు ఉప్పు ఇటుకలు, బి-కాంప్లెక్స్, నట్టల నివారణ మందులు సహా మొదటి, రెండో, మూడో బహుమతులు అందజేశారు. ప్రతి రైతుకు ఒక బహుమతితో పాటు 30 మంది రైతులకు ప్రత్యేక బహుమతులు కూడా ఇవ్వడంతో రైతులు రైతులు సంతోషం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో మాజీ మండల టిడిపి ప్రధాన కార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు, టిడిపి సీనియర్ నాయకులు నాగిశెట్టి చిన్న మాలకొండయ్య, ముస్లిం మైనార్టీ సెల్ అధ్యక్షులు కూటగుళ్ల మహబూబ్ బాషా, పెద్ద గోగులపల్లి గ్రామ టిడిపి అధ్యక్షులు పునుగుపాటి రవికుమార్, టిడిపి నాయకులు గల్లా చెన్నయ్య,మిరియం మల్లికార్జున, పునుగుపాటి వెంకటేశ్వర్లు గ్రామ రైతులు , రెండు మండలాల పశు వైద్య సహాయకులు పాల్గొన్నారు.

## కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలసిన ఎమ్మెల్యేలు, నాయకులు

**మార్కాపురం టౌన్ పెన్ పవర్ మార్చి31**

ఇటీవల మార్కాపురం జిల్లా నూతన కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన ఎం. విజయ సునీత ను ఎమ్మెల్యే లు, నాయకులు,అధికారులు కలిసి శుభాకాంక్షలు తెలుపుతున్నారు.ఈ సందర్భంగా మంగళవారం కలెక్టరేట్లో ఆమెకు మార్కాపురం, గిద్దలూరు ఎమ్మెల్యేలు కందుల నారాయణరెడ్డి, ముత్తుముల అశోక్ రెడ్డి, ఎర్రగొండపాలెం తెదేపా ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు లు కలసి ప్రత్యేక అభినందనలు తెలిపారు. నూతన జిల్లాను అభివృద్ధి పథంలో నడిపేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను కోరారు. అదేవిధంగా భాజాపా నాయకులు, గిద్దలూరు వీఆర్వోల సంఘం నాయకులు, ఇతర అధికారులు పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.



# కొంత నిరాశ ఉంది.. కానీ, బీసీసీఐ తీసుకున్న నిర్ణయం సరైనదే: గంగూలీ



**హైదరాబాద్ పెన్ పవర్:** భారత్–ఆస్ట్రేలియా మధ్య జరగనున్న ప్రతిష్ఠాత్మక టెస్టు సిరీస్ (బోర్డర్ – గవాస్కర్ ట్రోఫీ) వేదికల ఎంపికపై సోషల్ మీడియాలో జరుగుతున్న చర్చపై టీమిండియా మాజీ కెప్టెన్ సౌరభ్ గంగూలీ స్పందించారు. ఈడెన్ గార్డెన్స్‌లో టెస్టు మ్యాచ్ జరగకపోవడం పట్ల బెంగాల్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడిగా తనకు కొంత నిరాశ ఉన్నప్పటికీ, బోర్డు తీసుకున్న నిర్ణయం సరైనదేనని ఆయన అభిప్రాయపడ్డారు."ఒక మాజీ క్రికెటర్‌గా కోల్‌కతాలో మ్యాచ్ జరగాలని నేను కోరుకుంటాను. కానీ, కేవలం సంప్రదాయ వేదికలకే పరిమితం కాకుండా దేశవ్యాప్తంగా ఉన్న ఇతర మైదానాలకూ అవకాశం ఇవ్వడం ముఖ్యం" అని గంగూలీ అన్నారు. గువాహటి, రాంచీ వంటి నగరాల్లో టెస్టులు నిర్వహించడం వల్ల అక్కడి అభిమానులకు మేలు జరుగుతుందని, ప్రస్తుతం దేశంలోని అన్ని స్టేడియాల్లోనూ ప్రపంచ స్థాయి సదుపాయాలు ఉన్నాయని ఆయన చెప్పారు. 2001లో ఈడెన్ గార్డెన్స్‌లో ఆస్ట్రేలియాపై సాధించిన చారిత్రక విజయాన్ని గుర్తుచేసుకున్న దాదా, ఆనాటి ఆటగాళ్లంతా మళ్లీ ఒక చోట చేరాలని ప్లాన్ చేస్తున్నట్లు వెల్లడించారు. "మేమంతా ఈ నెలలోనే కలవాల్సి ఉంది. అయితే సచిన్ టెండూల్కర్ కుమారుడి (అర్జున్ టెండూల్కర్) వివాహం ఉండటంతో ఆ భేటీని వాయిదా వేశాం. త్వరలోనే ఆ వేడుక ఎప్పుడనేది ప్రకటిస్తాం" అని ఒక ఆసక్తికర విషయాన్ని పంచుకున్నారు. తన కెరీర్‌లో లార్డ్స్ బాల్కనీలో చొక్కా విప్పిన నాట్‌వెస్ట్ ట్రోఫీ విజయం కంటే.. కోల్‌కతా, అడిలైడ్, హెడింగ్లేలలో సాధించిన టెస్టు విజయాలే తనకు ఎక్కువ సంతృప్తినిస్తాయని గంగూలీ చెప్పారు. పాకిస్థాన్ తో జరిగిన టెస్టులో సెహ్వాగ్ ట్రిపుల్ సెంచరీ గురించి చెబుతూ... "300 పరుగుల దగ్గర సింగిల్ తీయమని నేను చెప్పినా వినకుండా, వీరూ సిక్స్‌తోనే దాన్ని పూర్తి చేశాడు. త్రిశతకాలు తరచూ రావు, అందుకే అప్పుడు నేను కాస్త కంగారు పడ్డాను" అని నవ్వుతూ పాత జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. ప్రస్తుతం బీసీసీఐ ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం నాగ్‌పుర్, చెన్నై, గువాహటి, రాంచీ, అహ్మదాబాద్‌లు బోర్డర్–గావస్కర్ ట్రోఫీకి ఆతిథ్యం ఇవ్వనున్నాయి.

# ధోనీ నా ఫోన్ లిఫ్ట్ చేయడు.. ఆయనకు నాకు మాటలు లేవు







**హైదరాబాద్ పెన్ పవర్:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2026 సీజన్ మధ్యలో చెన్నై సూపర్ కింగ్స్ కొత్త, పాత ప్లేయర్స్ కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక రీయూనియన్ క్యాంపెయిన్ సోషల్ మీడియాలో హాట్ టాపిక్ గా మారింది. ఈ వేడుకలో జట్టులోని దాదాపు అందరూ స్టార్ ఆటగాళ్లు కనిపించగా, జడేజా, ధోనీ ఒకరితో ఒకరు మాట్లాడుకోకపోవడం కెమెరాలలో రికార్డు అయింది. దీంతో వీరిద్దరి మధ్య కోల్డ్ వార్ స్టార్ట్ అయిందా అనే ప్రచారం మొదలయింది. ప్రస్తుతం నెట్టింట ఈ గొడవ తెగ ట్రెండింగ్ అవుతుంది. ఈక్రమంలో ఈ వివాదంపై రవీంద్ర జడేజా మాట్లాడుతూ.. అది కేవలం టెక్నికల్ ఎర్రర్ తప్ప మనస్పర్థలు లేవని స్పష్టం చేయడంతో క్రికెట్ అభిమానులు ఊపరి పీల్చుకున్నారు.

జడేజా మాట్లాడుతూ.. నేను రీయూనియన్‌కు వెళ్లే ముందే 'మహీ భాయ్'కి ఫోన్ చేసి ఎక్కడ ఉన్నారో అడుగుదామని అనుకున్నా.. కానీ ఆయన ఫోన్ స్విచాఫ్‌లో ఉండటంతో.. వేడుక జరిగే ప్రదేశంలో కూడా చాలా రద్దీగా ఉండటంతో మేమిద్దరం మాట్లాడుకునే ఛాన్స్ రాలేదన్నారు. అంతే తప్ప మా మధ్య ఎలాంటి గొడవలు లేవని నవ్వుతూ ఆన్సర్ ఇచ్చాడు. ధోనీకి ఫోన్ చేయడం కంటే అతడ్ని నేరుగా కలవడమే ఈజీ, ఎందుకంటే ఆయన ఎప్పుడు ఫోన్ వాడుతారో ఎవరికీ తెలియదని రవీంద్ర జడేజా ఫన్నీ కామెంట్స్ చేశాడు. 2022 ఐపీఎల్ సమయంలో కెప్టెన్సీ మార్పుతో జడేజా, ధోనీ మధ్య గొడవలు వచ్చాయని ప్రచారం జరిగింది. కానీ 2023 ఫైనల్‌లో జడేజా ఆఖరి బంతికి ఫోర్ కొట్టి సీఎస్కేని విజేతగా నిలిపిన తర్వాత ధోనీ అతడిని ఎత్తుకుని సెలబ్రేషన్స్ చేసుకోవడంతో ఆ వార్తలకు బ్రేక్ పడింది. ద

ఇప్పుడు మళ్ళీ ఇలాంటి చిన్న చిన్న విషయాలను పెద్దవి చేయవద్దని జడేజా ఫ్యాన్స్ ని కోరాడు. ధోనీ తనకు ఎప్పుడూ గురువు, మార్గదర్శి.. అతనిపై ఉన్న గౌరవాన్ని ఎప్పటికీ తగ్గించనని జడ్డూ తేల్చి చెప్పారు. ఈ రీయూనియన్ వివాదంపై జడేజా క్లారిటీ ఇవ్వడంతో అభిమానులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# పాక్ క్రికెటర్లకు కొత్త రూల్.. రాజకీయ పోస్టులు పెడితే కోటి ఫైన్!




**హైదరాబాద్ పెన్ పవర్:** పాకిస్థాన్ ఫాస్ట్ బౌలర్ నసీం షాకు ఆ దేశ క్రికెట్ బోర్డు (పీసీబీ) భారీ జరిమానా విధించింది. పంజాబ్ ముఖ్యమంత్రి మరియం నవాజ్‌పై సోషల్ మీడియాలో వివాదాస్పద పోస్ట్ చేసినందుకు గానూ అతడికి 72,000 అమెరికన్ డాలర్లు (పాకిస్థాన్ కరెన్సీలో సుమారు రూ. 2 కోట్లు) ఫైన్ వేసింది. ఈ ఘటన నేపథ్యంలో, కేంద్ర కాంట్రాక్టులో ఉన్న ఆటగాళ్లందరికీ పీసీబీ తీవ్ర హెచ్చరికలు జారీ చేసింది. ఇకపై రాజకీయపరమైన పోస్టులు పెడితే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేసింది. వివరాల్లోకి వెళితే... ఇటీవల పాకిస్థాన్ సూపర్ లీగ్ (పీఎస్ఎల్) 2026 ప్రారంభ మ్యాచ్‌కు పంజాబ్ సీఎం మరియం నవాజ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆమె మాజీ ప్రధాని నవాజ్ షరీఫ్ కుమార్తె, ప్రస్తుత ప్రధాని షెహబాజ్ షరీఫ్ కు కూతురు వరుస అవుతుంది. అయితే, నసీం షా సోషల్ మీడియాలో "గడాఫీ స్టేడియంలో ఆమెకు రాణికి ఇచ్చినంత గౌరవం ఎందుకు ఇస్తున్నారు?" అని వ్యంగ్యంగా పోస్ట్ చేశాడు. గల్ఫ్ యుద్ధం కారణంగా దేశంలో నెలకొన్న సంక్షోభం దృష్ట్యా ప్రభుత్వ పొదుపు చర్యల్లో భాగంగా అభిమానులను స్టేడియాల్లోకి అనుమతించని సమయంలో ఒక రాజకీయ నాయకురాలికి ఇంతటి ప్రాధాన్యత ఇవ్వడంపై ఈ పోస్ట్ దుమారం రేపింది. ఈ పోస్ట్‌ను వెంటనే తొలగించి, తన ఖాతా హ్యాక్ అయిందని నసీం షా వివరణ ఇచ్చే ప్రయత్నం చేశాడు. అయితే, ఈ వాదనను పీసీబీ అంగీకరించలేదు. ఈ నెల 27న అతడికి షోకాజ్ నోటీసు జారీ చేసి, విచారణ చేపట్టింది. క్రమశిక్షణ కమిటీ విచారణ అనంతరం సెంట్రల్ కాంట్రాక్ట్ నిబంధనలను, సోషల్ మీడియా మార్గదర్శకాలను ఉల్లంఘించినట్లు తేల్చి రూ. 2 కోట్ల జరిమానా విధించింది. నసీం షా బేషరతుగా క్షమాపణ చెప్పినట్లు బోర్డు తెలిపింది. ఈ ఘటనకు బాధ్యుడిగా అతడి సోషల్ మీడియా సలహాదారుడిని కూడా విధుల నుంచి తొలగించి, బ్లాక్‌లిస్ట్‌లో పెట్టింది. ఈ నేపథ్యంలో ఆటగాళ్ల సోషల్ మీడియా వినియోగంపై పీసీబీ కఠిన నిబంధనలు తీసుకొచ్చింది. జియో న్యూస్ కథనం ప్రకారం.. ఇకపై బోర్డు మీడియా విభాగం నుంచి ముందస్తు అనుమతి లేకుండా ఎలాంటి రాజకీయపరమైన పోస్టులు పెట్టరాదని ఆటగాళ్లకు, వారి మేనేజర్లకు స్పష్టం చేసింది. నిబంధనలు ఉల్లంఘిస్తే కనీసం కోటి రూపాయల జరిమానా విధిస్తామని హెచ్చరించింది. రాజకీయ పోస్టులను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని బోర్డు స్పష్టం చేసింది.



# వారణాసి సినిమాపై ఇంట్రెస్టింగ్ అప్ డేట్!



సూపర్ స్టార్ మహేష్ కథానాయకుడిగా దర్శక ధీరుడు రాజమౌళి దర్శకత్వంలో ప్రతిష్టాత్మకంగా –వారణాసి– తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం షూటింగ్ శర వేగంగా జరుగుతోంది. చిత్రీకరణ మొదలైన నాటి నుంచి రాజమౌళి అండ్ కో ఎక్కడా గ్యాప్ తీసుకోకుండా పని చేస్తున్నారు. ఎట్టి పరిస్థితుల్లో ముందుగా ప్రకటించిన సమయానికే రిలీజ్ చేయాలని కట్టుబడి టీమ్ పని చేస్తోంది. ఈనేపథ్యంలో సినిమాకు సంబంధించి ఇంట్రెస్టింగ్ అప్ డేట్ ఒకటి వెలుగులోకి వచ్చింది. మహేష్ తన పార్ట్ షూటింగ్ ను సెప్టెంబర్ లేదా? అక్టోబర్ కల్లా పూర్తి చేస్తారని తెలిసింది. అనంతరం కీరవాణి బ్యాక్ గ్రౌండ్ స్కోర్ పనులు మొదలు పెట్టాలని ప్లాన్ చేసుకుంటున్నారుట.సాధారణంగా రాజమౌళి సినిమాలంటే షూటింగ్ పూర్తి చేయడానికి సమయం తీసుకుంటారు. కానీ –వారణాసి– విషయంలో మాత్రం జక్కన్న పక్కా ప్లానింగ్‌తో షూటింగ్‌ను పరుగులు పెట్టిస్తున్నారు. ఓవైపు మహేష్ పై సన్నివేశ్రాలు చిత్రీకరిస్తుండగా మరోవైపు ఇతర పాత్రలకు సంబంధించిన షూటింగ్ కూడా ఏక కాలంలో జరుగుతోంది. కీలక షూట్ లో రాజమౌళి ఉండగా , మిగతా పార్ట్ కు సంబంధించిన షూట్ లో ఆయన టీమ్ పని చేస్తోంది. హీరోపై సన్ని వేశాల చిత్రీకరణ పూర్తయిందంటే మెజార్టీ పార్ట్ షూటింగ్ మొత్తం పూర్తయినట్లే.అప్పటి నుంచి షూటింగ్ పరంగా పెద్దగా ఫోకస్ చేయాల్సిన పని తగ్గుతుంది. సెట్ లో రాజమౌళి ఉన్నా? లేకపోయినా ఆయన టీమ్ మిగతా పనుల్ని సునాయాసంగా పూర్తి చేస్తుంది. అలాగే రాజమౌళి ప్రతి సినిమాకు విజువల్ ఎఫెక్ట్స్, ఇతర సాంకేతిక విభాగాలకు ఎక్కువ సమయాన్ని కేటాయిస్తారు. అయితే –వారణాసి– విషయంలో షూటింగ్‌తో పాటు సమాంతరంగా సాంకేతిక పనులను కూడా పూర్తి చేసేలా టీమ్ ప్లాన్ చేస్తోంది. మహేష్ బాబు షూటింగ్ పూర్తి చేసిన తర్వాత సినిమాను పూర్తి స్థాయిలో ఆవిష్కరించేందుకు కావాల్సిన సమయాన్ని రాజమౌళి తెలివిగా సద్వినియోగం చేసుకుంటారు.

ఇలా చేయడం వల్ల –వారణాసి– అనుకున్న సమయానికి విడుదల కావడానికి ఎంతో దోహదపడుతుంది. ఈ చిత్రాన్ని గ్లోబల్ స్థాయిలో రిలీజ్ ప్లాన్ చేస్తోన్న సంగతి తెలిసిందే. ఏకంగా 120 దేశాల్లో రిలీజ్ చేస్తున్నారు. ఒకేసారి ఇన్ని దేశాల్లో రిలీజ్ చేయడం అన్నది చిన్న టాస్క్ కాదు. రిలీజ్ కు సంబంధించి గ్లోబల్ స్థాయిలో పెద్ద పెద్ద ఏజెన్సీలు, పంపిణీ సంస్థలతో సంప్రదింపులు జరపాల్సి ఉంటుంది. అందుకు కూడా సమయం ఎక్కువగానే పడుతుంది. అయితే రాజమౌళి లాంటి లెజెండ్ కు అదేం పెద్ద పని కాదు. ఆస్కార్ తో అంతర్జాతీయంగా తనకున్న గుర్తింపుతో అనుకున్న గొప్పగా పాన్ వరల్డ్ లో రిలీజ్ చేస్తారు.



Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, ONGOLE MANDAL, prakasam district, Andhrapradesh-523001. and published at D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, ONGOLE MANDAL, prakasam district, Andhrapradesh-523001. Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/25/A2230, editorpenpower@gmail.com